# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 32 ❖ Issue - 3 ❖ May 2025




OWN AN
AWARD-WINNING
FRANCHISE
bestbrains
LEARNING CENTERS
NOW ENROLLING!
bestbrains
123-456-0000
bestbrains
123-456-0000
FREE Placement Test
Certified Teachers
Real Classroom Teaching
Non-Repetitive Curriculum
MATH
CODING
ABACUS
Entrepreneur
45TH ANNUAL
FRANCHISE
500
TOP LOW-COST
2024
With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.
bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-32 Issue-3
May 2025

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy**
(India)
kathanaveen@gmail.com

*

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.




న్యూజెర్సీలో తానా కాన్ఫరెన్స్ కిక్ ఆఫ్ ఈవెంట్
20






తానా మిడ్ అట్లాంటిక్‌లో థీమ్ తానా, మదర్స్ డే
22

ఆస్టిన్‌లో ఘనంగా థీమ్ తానా పోటీలు
26





తానా బ్యాడ్మింటన్ టోర్నమెంట్
30

వంశీ
పొలమారిన జ్ఞాపకాలు



అలా సెలవు తీసుకుందా మనిషి
44

## ఇంకా...

Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Election Schedule ... 12
TANA Foundation Donation Form ... 14
రైతు కోసం తానా ... 16
నెల్లిమర్లలో రైతు పరికరాల పంపిణీ ... 18
ప్రొ॥ వెల్చేరు నారాయణరావుకు
'తానా-గిడుగు రామమూర్తి' పురస్కారం ... 34
కథ - రెండు బంట్లు పోయాయి
- పూసపాటి కృష్ణంరాజు ... 36
జ్ఞాపకాలు
అగ్రహారం 'ఐకాన్' గుర్రప్పంతులు
- ఎ. జగన్నాథ శర్మ ... 52
కథ - అదృశ్య సైనికులు
- అజహర్ ... 56
సినిమా - పెద్ద హీరోయిన్ల కరువు
- జలపతి & శ్రీ అట్లూరి ... 68



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, అందరికీ మాతృదినోత్సవం *(Mothers Day)* సందర్భంగా శుభాకాంక్షలు.

మన సంస్కృతిలో తల్లికి ప్రథమ స్థానం ఇస్తాము. ఇది అన్ని దేశాలలోనూ ఉన్న సంప్రదాయమే. మాతృదేవోభవ అని ముందు స్మరించుకున్న తరువాతే మిగతా వారిని గౌరవించుకుంటాం.

దేశ సంరక్షణలో సైనికుల పాత్ర ప్రముఖమైనది. దేశ సైనికుల సేవనీ, త్యాగాలని స్మరించుకునే సందర్భం ఈ నెలలో వచ్చే మెమోరియల్ డే.

ఈ నెల చివరి సోమవారం, అంటే మే 26వ తేదీన అమెరికాలో 'మెమోరియల్ డే' *(Memorial Day)* జరుపుకుంటున్నాం. దేశ సంరక్షణ కోసం అహర్నిశలూ కృషిచేసే సైనికులని స్మరించుకోవడం అమెరికా దేశపౌరులుగా మన కర్తవ్యం.

ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధ విరమణ జరిగింది. ఈ సంఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులందరికీ అమరజోహార్లు.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits







## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt



# President's Message

**NIRANJAN SRUNGAVARAPU**
***President***

తానాపత్రిక పాఠకులకీ, కార్యవర్గానికీ, సభ్యులకీ, అందరికీ మాతృ దినోత్సవ **(Mothers Day)** సందర్భంగా శుభాకాంక్షలు. మన సాంప్రదాయంలో కూడా తల్లికి ప్రథమస్థానం ఇస్తాము.

అందుకే మాతృదేవోభవ అని ముందు స్మరించుకున్న తరువాతే, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అని గౌరవించుకుంటాము.

మే నెలలోనే 26వ తేదీన **Memorial Day** కూడా జరుపుకుంటాము. దేశ సంరక్షణ కోసం అహర్నిశలూ కృషిచేసే సైనికులని స్మరించుకోవడం అమెరికా దేశ పౌరులుగా మన కర్తవ్యం.

ఇహ తానా కార్యక్రమాల వరకూ వస్తే సమ్మర్ క్యాంపులు, పిల్లలతో పలు కార్యక్రమాలూ జరుగుతున్నాయి. అలాగే తానా ఫౌండేషన్ తరపున కూడ కొన్ని కార్యక్రమాలు ఇండియాలో జరుగుతున్నాయి.

ఈ కార్యక్రమ వివరాలు తానా వెబ్‌సైటులో పొందుపరుస్తాము.

జూలై 3, 4, 5 తేదీలలో జరిగే తానా సమావేశాలకి పెద్ద ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. అమెరికాలో వున్న తెలుగువారందరూ ఈ సమావేశాలకి హాజరు కావాలని మా ఆకాంక్ష. అమెరికాలో వున్న తెలుగువారందరికీ ఇదే మా ఆహ్వానం.

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS


**Rajesh Yarlagadda**
*Appalachian*


**Sateesh Chinta**
*Capital*


**Paramesh Devineni**
*DFW*


**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*


**Sriharsha Garikapati**
*Midwest*


**Krishna Prasad Sompally**
*New England*


**Ramakrishna Vasireddy**
*New Jersey*


**Deepika Sammeta**
*New York*


**Neelima Manne**
*North*


**Sriman N Yarlagadda**
*North Central*


**Suresh Patibandla**
*North West*


**Venkat Adusumalli**
*Northern California*


**Sivalinga Prasad Chava**
*Ohio Valley*


**Sekhar Kolla**
*Rocky Mountains*


**Madhukara B Yarlagadda**
*South East*


**Emesh Gutta**
*South Central*


**Sumanth Pusuluri**
*South West*


**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## Telugu Association of North America

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

Dear TANA Members,

With the authorization of the Board of Directors (BOD) of the Telugu Association of North America (TANA), the Nominations

and Elections (N/E) Committee will be conducting the upcoming organizational nominations and elections for the following positions and terms:

Executive Committee: 2025–2027

Board of Directors (Donor and Non-Donor): 2025–2029

Trustees of the TANA Foundation (Donor and Non-Donor): 2025–2029

The N/E Committee is pleased to invite nominations for all open positions as outlined in the official election schedule. All nominations must comply with the eligibility requirements and submission timelines set forth in the TANA Bylaws and the Committee's published procedures.

We encourage all members to participate actively and cooperate fully to help make this election process smooth, transparent, and rewarding for the entire TANA community.

**Chairperson** **Kanakam Babu Inampudi**

**Members** **Rajesh Jampala, Vijay Gudiseva**

TANA Nominations/ Elections Committee
(Email: elections@tana.org)

## NOMINATIONS/ ELECTIONS SCHEDULE

| | |
|---|---|
| Publication of Election Schedule | Friday May 30, 2025 |
| Last date for receipt of Nominations | Wednesday June 11, 2025 |
| Approval of nominations/notification to Candidates | Saturday, June 14, 2025 |
| Last date for withdrawal of Nominations | Friday, June 20, 2025 |
| Publication/notification of final list of Nominations | Monday, June 23, 2025 |
| Presentation of Final List to the Board | Friday June 27, 2025 |
| Certification/Publication of Election Results | Saturday June 28, 2025 |

## OPEN POSITIONS FOR THE 2025-2027/29 ELECTION CYCLE

| | |
|---|---|
| Board of Directors | 5 Open Positions as follows for a 4 Year Term – 2025-2029<br>Non-Donor Director (Four positions)<br>Donor Director (One position) |
| Executive Committee | 37 Open Positions as follows for a 2 Year Term - 2025-2027 |
| | Executive Vice President |
| | Secretary |
| | Treasurer |
| | Joint Secretary |
| | Joint Treasurer |
| | Community Service Coordinator |
| | Cultural Service Coordinator |
| | Women Services Coordinator |
| | Special Projects Coordinator |
| | International Coordinator |
| | Sports Coordinator |
| | Youth Coordinator |
| | Education Coordinator |
| | Health Services Coordinator |
| | Benefits Coordinator |
| | Events Coordinator |
| | Media Coordinator |
| | NRI Students Coordinator |
| | Social Welfare Coordinator |
| | Regional Representative - New England |
| | Regional Representative - New York |
| | Regional Representative - New Jersey |
| | Regional Representative - Mid Atlantic |
| | Regional Representative - Capital |
| | Regional Representative - Appalachian |
| | Regional Representative - Southeast |
| | Regional Representative - North |
| | Regional Representative - Ohio Valley |
| | Regional Representative - Midwest |
| | Regional Representative - South Central |
| | Regional Representative - DFW |
| | Regional Representative - Southwest |
| | Regional Representative - North Central |
| | Regional Representative - Southern California |
| | Regional Representative - Northern California |
| | Regional Representative - Northwest |
| | Regional Representative - Rocky Mountains |
| TANA Foundation | 11 Open positions as follows for a 4 Year Term - 2025-2029<br>Foundation Trustee 4 years term (Nine positions)<br>Foundation Donor Trustee 4 years term (Two positions) |

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ______________________ Phone: ______________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ____________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

PER EACH TARPAULIN: $25

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతుకోసం తానా

వితనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

**Kindly use the below link to donate generously**

**https://tana.org/donation/tana/80**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.



PER EACH
POWER SPRAYER WITH
PROTECTIVE KIT **$100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

## రైతు కోసం తానా

# రైతు పరికరాల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సభ్యులు బొద్దు సుధాకర్ సహకారంతో ఏ.పి. మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లి మరియు లింగాలవలస గ్రామాలకు సంబంధించిన రైతులకు టార్పాలిన్ కవర్లను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమములో మాజీ వ్యవసాయ ఎడి బొడ్డాడి సీతారామం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులందరు సేంద్రీయ ఎరువుల ద్వారా వ్యవసాయం చేయాలని, దాని ద్వారా మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. సేంద్రీయ ఎరువులు తయారుచేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమములో రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.






ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
రైతుకోసం తానా
DISTRIBUTION OF
POWER SPRAYERS AND TARPAULINS





# న్యూ జెర్సీలో తానా కాన్ఫరెన్స్ కిక్ ఆఫ్ ఈవెంట్




న్యూ జెర్సీ ఎడిసన్ పట్టణంలోని గోదావరి రెస్టారెంట్‌లో మే 17వ తేదీన 24వ తానా కాన్ఫరెన్స్ కిక్ ఆఫ్ ఈవెంట్ విజయవంతంగా జరిగింది. న్యూజెర్సీ తానా నాయకులు రాజా కసుకుర్తి, లక్ష్మీ దేవినేని, శ్రీరామకృష్ణనగరంలో వున్న తానా సభ్యులను, శ్రేయోభిలాషులు, MATA, TTA నాయకులను, మీడియాను ఈ లంచ్ మీటింగ్‌కి ఆహ్వానించగా, తానా ప్రెసిడెంట్ ఎలెక్ట్ డా. నరేన్ కొడాలి వాషింగ్టన్ డీసీ నుంచి, కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, డైరెక్టర్ సునీల్ పాంత్ర, సెక్రటరీ కిరణ్ దుగ్గిరాల డెట్రాయిట్ నుంచి, తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి ఫిలడెల్ఫియా నుంచి వచ్చారు.

మొదటగా తానా సెక్రెటరీ రాజా కసుకుర్తి, ఫౌండేషన్ సెక్రెటరీ లక్ష్మీ దేవినేని అందరికీ స్వాగతం చెప్పి తానా కాన్ఫరెన్స్ విజయవంతంగా చేయటానికి అందరి సహకారం అవసరం అని తెలిపారు.

డా. నరేన్ కొడాలి మాట్లాడుతూ అన్ని సంస్థలకు అప్పుడప్పుడు కొన్ని సమస్యలు రావడం సహజమేనని, తానాలాంటి పెద్ద వాలంటరీ సంస్థకు ఇంకా సహజమని, తానా నాయకత్వం, ఆ సమస్యను ధైర్యంగా ఎదుర్కొని, పరిష్కరించే పనిలోనే ఉందని, దానితోపాటు రెండేళ్లకొకసారి వచ్చే, అందరూ ఎదురుచూసే కాన్ఫరెన్స్‌ను నిర్వహించాల్సిన బాధ్యత కూడా ఉందని, అందులో భాగంగానే మీ దగ్గరకు వచ్చి పేరు పేరునా మీ అందరి సహకారం కోరుతున్నామని తెలిపారు.

సునీల్ పాంత్ర మాట్లాడుతూ ఎంతోమంది రాజకీయ, సినీ ప్రముఖులతో కాన్ఫరెన్స్ అందరికీ నచ్చేలా ఉంటుందని అన్నారు. కిరణ్ దుగ్గిరాల మాట్లాడుతూ ఇప్పటికే డెట్రాయిట్ లో ప్రతి వారాంతంలో దాదాపు 200 మంది నిర్వి రామంగా పని చేస్తున్నారని తెలిపారు.

రవి పొట్లూరి మాట్లాడుతూ, తానా కాన్ఫరెన్స్‌కి అందరూ రావాలని, అందరి మద్దతు కావాలని అన్నారు.

చివరగా గంగాధర్ నాదెళ్ల మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా తానాలో వచ్చిన సంక్షోభం వలన, కొన్ని సంఘాలు చేసిన పొరపాట్ల వలన, అన్ని తెలుగు సంఘాల ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఈ సమయంలోనే అందరూ తమ మద్దతు ఇచ్చి, తమ విరాళాలతో తానా మీద ఉన్న నిజమైన ప్రేమ చూపించాలని అన్నారు.

రాజా కసుకుర్తి 25000 డాలర్ల విరాళంతో ప్రారంభం అయి, అనేకమంది ప్రకటించిన విరాళాలతో మొత్తం విరాళాలు 1,05,000 డాలర్లకు చేరింది. గంగాధర్ నాదెళ్ల మాట్లాడుతూ, న్యూ జెర్సీ చాలా పెద్ద ఏరియా అని, అనేకమంది పెద్దవాళ్లు ఉన్నారని, రాజా కసుకుర్తి 2,00,000 డాలర్ల టార్గెట్ తీసుకున్నాడని, అది సాధిస్తాడని అన్నారు.

పసందైన విందు భోజనాల మధ్య ఈ మీటింగ్ ఆహ్లాదకరంగా జరిగింది.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# 24th TANA CONFERENCE

## తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

## VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE, NOVI, MICHIGAN













**Conference Team:**

**Udaya Kumar Chapalamadugu**
Coordinator

**Gangadhar Nadella**
Chairman

**Srinivas Koenru**
Co-Coordinator

**Sunil Pantra**
Director

**Kiran Duggirala**
Secretary

**Jogeswara Rao Peddiboyina**
Treasurer

**Neelima Manne**
Regional Representative-North

www.tanaconference.org

# తానా మిడ్-అట్లాంటిక్ ఆధ్వర్యంలో

# థీమ్ తానా పోటీలు, మదర్స్ డే వేడుకలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన థీమ్ తానా పోటీలు, మదర్స్ డే వేడుకలు మే 17వ తేదీన వెస్ట్ చెస్టర్‌లోని ఈస్ట్ హైస్కూల్‌లో విజయవంతంగా జరిగాయి. ఈ వేడుకలకు ఫిలడెల్ఫియా, డెలావేర్, హారిస్‌బర్గ్ ప్రాంతాల నుండి 300 మందికి పైగా కళాకారులు హాజరై తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. గానం, నృత్యం, అందాల పోటీలతో సహా పలు విభాగాలలో పోటీదారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోటీలు రాత్రి 11 గంటల వరకు నిరాటంకంగా కొనసాగి, అద్భుతమైన ప్రదర్శనలతో సుమారు వెయ్యి మంది పైగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గాయని సునీత ఉపద్రష్ట హాజరయ్యారు. మదర్స్ డే వేడుకలలో భాగంగా, బృందం అనేక నృత్య ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలను నిర్వహించింది. సాయంత్రం జరిగిన కార్యక్రమాలలో 'మమ్మీ అండ్ మీ' అనే ప్రత్యేక కార్యక్రమం హైలైట్‌గా నిలిచింది. దీనిని సునీత వాగ్వల, అపర్ణ వాగ్వల సమర్థవంతంగా సమన్వయం చేశారు.

ఈ వేడుకల్లో భాగంగా తానా మిడ్-అట్లాంటిక్ బృందం తానా పూర్వాధ్యక్షులు, 24వ తానా మహాసభల చైర్మన్ నాదెళ్ల గంగాధర్, తెలుగు టైమ్స్ చెన్నూరి వెంకట సుబ్బారావు, రవి మైరెడ్డి, ఇమ్మిగ్రేషన్ అటార్నీ కవిత రామస్వామి, టీవీ 9 ప్రతినిధి ఉజ్వల్ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో గాయని సునీత ప్రేక్షకులతో ఆత్మీయంగా ముచ్చటించారు, హాజరైనవారితో ఫోటోలు దిగారు, సినీగీతాలను











ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఆమెను తానా వారు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ధీమ్ తానా పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాతలు, స్పాన్సర్ లు, విక్రేతలు, వాలంటీర్లందరికీ తానా బోర్డ్ సభ్యుడు రవి పొట్లూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తానా మిడ్-అట్లాంటిక్ రీజనల్ ప్రతినిధి వెంకటేశ్వరరావు సింగు, ధీమ్ తానా అడ్వైజర్ సతీష్ తుమ్మల ఈ వేడుకల విజయవంతానికి కీలకపాత్ర పోషించారు. కార్యక్రమ సమన్వయానికి కృష్ణ నందమూరి, సురేష్ యలమంచి, సరోజ పావులూరి కృషి చేశారు. అద్భుతమైన అలంకరణ వ్యవహారాలను ఫణి కంతేటి చూశారు. స్టాల్ ఏర్పాటు, బూత్ నిర్వాహకుల సమన్వయానికి సురేష్ యలమంచి, ఫణి కంతేటి కృషి చేశారు. ఆహార ఏర్పాట్లను సునీల్ కొగంటి, కోటి యాగంటి, రాజు




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
48
YEARS OF SERVICE
1977-2025
Our Youth are Our Heritage


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
48

గుండాల పర్యవేక్షించారు. విశ్వనాథ్ కొగంటి ఫోటో వ్యవహారాలను చూడగా, ‘మామీ అండ్ మీ’ కార్యక్రమాన్ని గోపి, సునీత వాగ్వల; యువ వాలంటీర్ల సమన్వయానికి రంజిత్ మామిడి; రిజిస్ట్రేషన్లను కృష్ణ నందమూరి, ఫణి కంతేటి, రవీణ తుమ్మల పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్వేత కొమ్మోజి వ్యవహరించారు. వీరితోపాటు వలంటీర్లు నాయుడమ్మ యలవర్తి, మోహన్ మల్ల, చలం పావులూరి, ప్రసాద్ క్రోతపల్లి, మనీషా మేక, భవాని క్రోతపల్లి, రాజేశ్వరి కొడాలి, భవాని మామిడి, రవీణ తుమ్మల, శ్రీనివాస్ అబ్బూరి, రంజిత్ కోమటి, సుబ్బ ముప్పా, శ్రీనివాస్ కోట, రమేష్ గుట్టా, చందు భాసుత్కర్, ప్రసాద్ కస్తూరి, జాన్ ఆల్ఫ్రెడ్, దీప్తి కోకా, రమ్య పావులూరి, అపర్ణ వాగ్వల, కృష్ణిత నందమూరి, వ్యోమ్ క్రోతపల్లి, ధీరజ్ యలమంచి, లౌక్య పావులూరి, మన్విత యాగంటి కార్యక్రమ విజయవంతానికి కృషి చేసారు.

ఈ కార్యక్రమానికి రవి పొట్లూరి, రాజా కసుకుర్తి, వెంకట్ సింగు, సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, సతీష్ చుండ్రు, ఫణి కంతేటి, సుబ్రహ్మణ్యం ఓసూరు, సురేష్ బొందుగుల మొదలైనవారు దాతలుగా వ్యవహరించారు. నమస్తే ఇండియా రెస్టారెంట్ పసందైన విందును అందించింది.

ఈ కార్యక్రమానికి పలువురు తానా నాయకులు హాజరయ్యారు. 24వ తానా మహాసభల చైర్మన్ నాదెళ్ల గంగాధర్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, కాన్ఫరెన్స్ సెక్రటరీ కిరణ్ దుగ్గిరాలలను ఈ కార్యక్రమంలో సత్కరించారు. గంగాధర్ నాదెళ్ల రాబోయే మహాసభల గురించి సమాచారం పంచుకుని, జులై 3-5 తేదీల్లో డెట్రాయిట్‌లో జరగనున్న 24వ తానా మహాసభలకు అందరినీ ఆహ్వానించారు. 24వ తానా మహాసభలకు మిడ్ అట్లాంటిక్ టీమ్ లక్ష అమెరికన్ డాలర్స్ విరాళంగా ప్రకటించింది.

తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నరేన్ కొడాలి, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, కార్యదర్శి రాజా కసుకుర్తి, మిడ్ అట్లాంటిక్ ఆర్‌వీపి వెంకటేశ్వరరావు సింగు, ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఒరుగంటి, టీమ్ స్క్వేర్ చైర్ కిరణ్ కొత్తపల్లి, మిడ్-అట్లాంటిక్ తానా పూర్వ రీజినల్ కోఆర్డినేటర్లు సునీల్ కొగంటి, సతీష్ చుండ్రు, తానా న్యూ ఇంగ్లాండ్ ఆర్‌వీపి కృష్ణప్రసాద్ సొంపల్లి, 24వ మహాసభ యూత్ కమిటీ చైర్ విశాల్ బెజవాడ, సతీష్ మేక తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ తానా మిడ్-అట్లాంటిక్ బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.



# ఆస్టిన్‌లో ఘనంగా థీమ్ తానా పోటీలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో జరగనున్న 24వ తానా మహాసభలలో భాగంగా నిర్వహించిన 'థీమ్ తానా 2025' సాంస్కృతిక పోటీలు ఆస్టిన్ నగరంలో తానా ప్రాంతీయ ప్రతినిధి సుమంత్ పుసులూరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ టెక్సాస్ ప్రాంతం నుండి 400 మందికి పైగా పాల్గొనడంతో ఈవెంట్ విజయవంతమైంది. క్లాసికల్, ఫోక్, మరియు ఫిల్మీ నృత్యపోటీలలో వివిధ వయస్సు గ్రూపుల నుండి వచ్చిన బృందాలు పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



పాటల పోటీలు-క్లాసికల్, ఫిల్మీ/ఫోక్ శైలుల్లో చిన్న పిల్లల నుండి పెద్దల వరకూ అందరూ తమ ప్రతిభను ప్రదర్శించారు. బ్యూటీ పేజెంట్ ఆడిషన్స్ మిస్ టీన్ తానా, మిస్ తానా, మిసెస్ తానా టైటిళ్లకోసం నిర్వహించిన ఎంపిక కార్యక్రమాల్లో కూడా పలువురు పాల్గొన్నారు. ఆస్టిన్ ప్రిలిమినరీల్లో విజేతలుగా నిలిచిన వారు 2025 జూలై 3, 4, 5, తేదీల్లో మిచిగన్ రాష్ట్రంలోని నోవీ నగరంలో జరిగే తానా మహాసభల జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారు.

ఈ విజయవంతమైన కార్యక్రమానికి తమ మద్దతు, సహకారం అందించిన ఆస్టిన్ తానా టీం, స్వచ్ఛంద సేవకులు, న్యాయనిర్ణేతలు, స్పాన్సర్లు, ప్రేక్షకులకు సుమంత్ పుసులూరి ధన్యవాదాలు తెలియజేశారు.






Telugu Association of North America
24th TANA CONFERENCE


24th TANA CONFERENCE

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**Venue:**
Suburban Collection Showplace,
Novi, Michigan

## ధీం-తానా 2025

### Dhim TANA Team:

**Neelima Manne**
Chair

**Subratha Gaddam**
Co-Chair

**Archana Chavalla**
Co-Chair

**Kusuma Akkireddy**
Co-Chair

**Swapna Ellendula**
Co-Chair

**Manjeera Paladugu**
Co-Chair

### Conference Team:

**Udaya Kumar Chapalamadugu**
Coordinator

**Gangadhar Nadella**
Chairman

**Srinivas Koneru**
Co-Coordinator

**Sunil Pantra**
Director

**Kiran Duggirala**
Secretary

**Jogeswara Rao Peddiboyina**
Treasurer

**Neelima Manne**
Regional Representative-North

www.tanaconference.org | www.dhimtana.tanaconference.org

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

## TANA Matrimony



# DREAM IT. BELIEVE IT. MAKE IT HAPPEN!

# 50% OFF

## REGISTRATIONS

**OFFER VALID TILL JUNE 30TH, 2025**

PROMO CODE

**UGADI2025**

TANA Matrimony Portal

## NEW BEGINNINGS IN NEW YEAR

**AARTHIKA ANNE**
Chair

**SOHINI AYINALA**
Advisor

POOLANI JASTI | LAKSHMI PALETI | LAKSHMI SURYADEVARA

# తానా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) క్రీడాకారులకోసం వివిధ రకాల ఆటలపోటీలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మే 17వ తేదీన తానా బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించింది. ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో వివిధ టీమ్‌లు పాల్గొన్నాయి. వివిధ వయస్సులలోని తెలుగు క్రీడాభిమానులు ఇందులో పాల్గొన్నారు. సౌత్ ఈస్ట్ రీజినల్ కోఆర్డినేటర్ మధుకర్ ఈ పోటీలను తానా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నాగ పంచుమర్తి సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన ఉదయ్, ఎజె అద్భుతమైన క్రీడావేదికలు మరియు నిర్వహణకు సహకరించారు. చందు టోర్నమెంట్ ప్లానింగ్, లక్ష్మి ఈవెంట్ ప్రమోషన్, సాయి తదితరుల సహకారంతో ఈ టోర్నమెంట్ విజయవంతమైంది.

















తానా నాయకులు అంజయ్య చౌదరి లావు, శ్రీనివాస్ లావు, భరత్ మద్దినేని, వినయ్ మద్దినేని, కిరణ్ గోగినేని, ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ నుండి సతీష్ పునాటి, శ్యామ్ మల్లవరపు, విజయ్ కొట్ట, విష్ణు వైదన, శ్రీనివాస్ ఉప్పు, తామా నుంచి రాఘవ తడవర్తి, సురేష్ బండారు, సాయిరామ్ కారు మంచి, సునీల్ దేవరపల్లి, శ్రీనివాసులు రామిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వీరితోపాటు తానా అభిమానులు మురళి బొద్దు, సుధాకర్ బొద్దు, భాను గుళ్లపల్లి, అనిల్ చిమిలి తదితరులు హాజరు కావడం ఈ కార్యక్రమానికి మరింత జోష్ తీసుకువచ్చింది. ఈ పోటీల్లో విజేతలకు ట్రోఫీలను, బహుమతులను అందించారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE, NOVI, MICHIGAN**

## VENDOR EXHIBITS

**ENTER - EXPLORE - ENJOY THE GLOBAL MARKET**

### MAJOR CATEGORIES TO EXHIBIT:

- Precious & Semi-Precious Jewelry
- Arts & Crafts
- Boutiques & Apparel
- Real Estate & Corporate
- Non-Profit Organizations
- Electronics & Financial

### EXHIBITOR / VENDOR BENEFITS:

- Biggest Platform to Showcase Creative and Exciting Products
- Quick Access to New Markets
- 12,000 Visitors Expected
- Convenient Floor Plan
- Spacious Draped Booths



**Organizing Team:**


Kalyan Karumanchi
Exhibits Chair
(248) 470 3252

Rama Krishna Veeramachaneni
Exhibits Co-Chairs
(214) 668 2178

Anil Kumar Chittoju
Exhibits Co-Chairs
(313) 408 4300

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

### తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE, NOVI, MICHIGAN**

## 2ND GEN TELUGU YOUTH SHARE YOUR STORY!







No matter what you do or where you grew up – your Telugu roots make you unique.
Now's your chance to tell the world what that means to YOU.

**TELL IT YOUR WAY:**

- 📝 Write in English or Telugu
- 🎥 Or Submit a Video or Voice Recording
- 🖼️ Include Your Photo + a- Brief Bio + One-Paragraph Synopsis

**TOP 3 STORIES WILL:**

- ▶ Be Published in our Souvenir
- ▶ Be Featured on TANA YouTube Channel

## 🏆 TOP STORY WINS $500

**SPONSORED BY TANA (TELUGU ASSOCIATION OF NORTH AMERICA)**

**SUBMISSION GUIDELINES:**

- 🗒️ 500–1500 Words (or equivalent in video/voice)
- 📍 Must be Present in Novi, Michigan on July 4th to Participate
- 📷 Include Your Name, Photo, and a Short Description about Yourself

**Submit to: 2025TANALiterary@gmail.com** **Deadline: May 15th, 2025**

**కమిటీ:**

డిట్రాయిట్ తానా పండుగ పత్రిక కమిటీ అధ్యక్షులు: పిన్నమనేని శ్రీనివాస్

**సహాయ అధ్యక్షులు:**

నర్రా వెంకటేశ్వర రావు, కైలాస ప్రకాష్, బూదరాజు కృష్ణ మోహన్



# ప్రొ॥ వెల్చేరు నారాయణరావుకు

## తానా-గిడుగు రామమూర్తి భాషా పురస్కార ప్రదానం

***ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు రామమూర్తి పేరు మీద ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రూ. 50,000ల నగదుతో కూడిన పురస్కారాన్ని అంద జేస్తోంది. తెలుగు భాషావికాసానికి, అభ్యున్నతికి విశేషంగా కృషి సల్పిన ప్రముఖులను ఈ పురస్కారంతో తానా గౌరవించి సత్కరిస్తోంది. 2002 నుంచి ఈ అవార్డులను అందజేస్తున్న తానా 2025వ సంవత్స రానికిగాను ఈ పురస్కారాన్ని ప్రముఖ భాషావేత్త, సాహితీవేత్త ప్రొఫెసర్ వెల్చేరు నారాయణరావుగారికి అందజేసింది.***

***వ్యవహారిక భాషకు ప్రాచుర్యం కల్పించిన వ్యక్తిగా, గొప్ప భాషా శాస్త్రవేత్తగా, పరిశోధకునిగా, సంఘ సేవకునిగా గుర్తింపు పొందిన గిడుగు రామమూర్తి (1863-1940) భాషాసేవలను స్మరించు కుంటూ ఆయన పేరు మీద ప్రతి రెండు సంవత్సరా లకు ఒకసారి తానా పురస్కారాలను అందజేస్తోంది. తెలుగు భాషా వికాసానికి, అభ్యున్నతికి విశేషంగా కృషి సల్పిన ప్రముఖులను ఈ పురస్కారంతో తానా గౌరవించి సత్కరిస్తోంది. 2025వ సంవత్సరానికి ఈ పురస్కారాన్ని ప్రముఖ భాషావేత్త సాహితీవేత్త ప్రొఫెసర్ వెల్చేరు నారాయణరావుగారికి అందించింది.***

ప్రొఫెసర్ వెల్చేరు నారాయణరావు జగమెరిగిన సాహిత్యాధ్యాయి. భాషాప్రాంతాల కతీతంగా, ఏ శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం చూసినా ప్రపంచంలోని అత్యుత్తమ సాహిత్య పరిశోధకులుగా ఎన్నదగిన నారాయణరావు జననం ఫిబ్రవరి 1, 1932న (అధికారిక రికార్డులలో జులై 14, 1931) శ్రీకాకుళం జిల్లాలోని అంబఖండి అనే కుగ్రామంలో. ఏలూరు సి.ఆర్. రెడ్డి కళాశాలలో బి.ఎ. డిగ్రీ పూర్తి చేసుకున్న నారాయణరావు ఆ కళాశాల లోనే సుమారు ఇరవయ్యేళ్లపాటు తెలుగు సాహిత్యాధ్యాపకుడిగా పనిచేశారు. 1974లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. 'తెలుగులో కవితావిప్లవాల స్వరూపం' అన్న పేరుతో 1978లో ఆయన ప్రచురించిన పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం తెలుగు సాహిత్య విద్యార్థులకు పరిశోధనా పద్ధతుల్లో కొత్తదారి చూపించడమేకాక, ఆనాటినుంచి ఈనాటికీ తెలుగు భాషలో వచ్చిన అత్యుత్తమ అధ్యయనాలలో ఒకటిగా ఎన్నబడుతూనే ఉంది.

1971లో అమెరికా వెళ్లిన నారాయణరావు, అక్కడి విస్కాన్సిన్ విశ్వ విద్యాలయంలో కృష్ణదేవరాయ పీఠపు విశిష్టాచార్యుడి హోదాలో తెలుగు భాషా సాహిత్యాలను 40 యేళ్లపాటు నిరాటంకంగా బోధించారు. అదే సమయంలో తన పరిశోధనలతో తెలుగు సాహిత్యానికి ప్రపంచవేదికపై సముచిత స్థానాన్నేర్పరచారు. ఆపైన కొద్దికాలం షికాగో విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా కొనసాగిన నారాయణరావును, 2015లో కొప్పాక ఫౌండేషన్‌వారు అట్లాంటాలోని ఎమరీ విశ్వవిద్యాలయంలో తాము ఏర్పరిచిన, తెలుగు సంస్కృతీ సాహిత్య చరిత్రల అధ్యయన పీఠాచార్యుడిగా ఆహ్వానించి గౌరవించారు. జెరూసలేమ్‌లోని హిబ్రూ విశ్వ విద్యాలయం, న్యూయార్క్‌లోని జాన్ సైమన్ గూగెన్‌హైమ్ పీఠం, బెర్లిన్‌లోని వీజెన్‌షాఫ్ట్ కాలేజ్ మొదలైన ప్రముఖ సంస్థలలో నారాయణరావు విశిష్ట సభ్యత్వాలు వారి సుదీర్ఘ సమున్నత సాహిత్య ప్రస్థానంలో అందుకున్న అనేకానేక పురస్కారాల్లో కొన్ని మాత్రమే.

సంస్కృతేతర భాషాసాహిత్యం, మౌఖికసాహిత్యం తగినంత గుర్తింపు పొందడంలో నారాయణరావు కృషి అమూల్యమైనది. ఎ.కె. రామానుజన్, సంజయ్ సుబ్రహ్మణ్యం, డేవిడ్ షూల్మన్ వంటి ప్రసిద్ధ సాహిత్య

చరిత్రకారులు, అధ్యయనశీలురతో కలిసి భారతీయ మౌఖిక, సాంప్రదాయ సాహిత్య సంస్కృతీ చరిత్రలపై నారాయణరావు చేసిన పరిశోధనలు, వెలువరించిన అధ్యయన ఫలితాలు అనితరసాధ్యమైనవి అనడం అతిశయోక్తి కాదు. అల్లసాని పెద్దన మనుచరిత్రము, పింగళి సూరన కళాపూర్ణోదయము, పాల్కురికి సోమనాథుని బసవపురాణము, నంది తిమ్మన పారిజాతాపహరణము వంటి కావ్య సాహిత్యం మొదలుకొని గురజాడ అప్పారావు కన్యాశుల్కం, చాసో కథలు, విశ్వనాథ సత్యనారాయణ నవలికలు, వచన కవిత్వం వంటి వర్తమాన, ఆధునిక సాహిత్యం దాకా ఇతర అధ్యాపకులతో కలిసి నారాయణరావు ఎన్నో ఆంగ్లానువాదాలు చేశారు. ఇలా వెయ్యేళ్లపాటి సాహిత్యాన్ని ఇంత విస్తృతంగా అధ్యయనం చేసి, అనువదించి, ప్రపంచానికి తెలుగు సాహిత్యంపట్ల ఒక సమగ్రమైన అవగాహననిచ్చిన వ్యక్తి చరిత్రలో బహుశా మరొకరు లేరు.

నారాయణరావు చేసినవి కేవలం అనువాదాలే అనుకోవడం ఆయన బహుముఖీయమైన కృషిని తక్కువ చేయడమే అవుతుంది. ఒక కావ్యాన్ని కేవలం అనువదించడమేకాక, ఆ కావ్యపు విశిష్టతను, విశ్లేషించి అర్థం చేసుకోవలసిన పద్ధతులను, అనువాదపు సందర్భాన్ని, తద్వారా సాహిత్యచరిత్రను ఒక కొత్త దృక్కోణం నుంచి చూడవలసిన అవసరాన్ని తన అనువాదాలతో పాటు అనుబంధంగా అందించడం ద్వారా సాహిత్యాన్ని ఎలా చదవాలి, ఎందుకు చదవాలి అనేది కూడా తెలియచెబుతూ నారాయణరావు భావి భాషా సాహిత్య పరిశోధకులకు మార్గదర్శిగా నిలిచాడు.

రామాయణాది పౌరాణిక గాథలు, భారతీయులకే ప్రత్యేకమైన నీతికథా సంప్రదాయం వంటి విషయాలపై నారాయణరావు విశ్లేషణ లోతైనది. ఆంగ్లేయుల పాలన వల్ల మనం కోల్పోయిన సాహిత్య సంస్కృతీ సంపద విలువను, మనం పోగొట్టుకున్న భారతీయతను, మనదైన సాహిత్య చారిత్రక దృక్పథాన్ని వివరించి చూపుతూ, ఆంగ్లేయుల రాకకు పూర్వమే భారతదేశంలో సాహిత్య



సాంస్కృతిక ఆధునికత ఉన్నదని, ఆంగ్లేయుల ప్రభావం వల్ల వచ్చినది మాత్రమే ఆధునికత కాదనీ తన వ్యాసాల ద్వారా నారాయణరావు తెలియజెప్పాడు.

తెలుగు భాషకు ఇంత సేవచేసిన ఆయనను తానా గిడుగు పురస్కారంతో సత్కరించి ఆయన సాహిత్యసేవను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది.

ఏలూరులో అంబికా సంస్థల వ్యవస్థాపకులు శ్రీ ఆలపాటి రామచంద్రరావు శతజయంతి ఉత్సవాల్లో డాక్టర్ వెల్చేరు నారాయణరావుగారికి 11వ తానా-గిడుగు రామమూర్తి తెలుగు భాషా పురస్కారాన్ని తానా నాయకులు అందజేసి సత్కరించారు. తానా నాయకులు చందు గొర్రెపాటి, వి.ఎల్.ఎం.ఆర్. వెంకటరావు ఈ అవార్డును ఆయనకు అందించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, హిందూ యువజన సంఘం సెక్రటరీ కళారత్న కె.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ❀




❈ పూసపాటి కృష్ణంరాజు

# రెండు బంట్లు పోయాయి

గంట నాలుగైనా వైశాఖమాసం ఎండ తీవ్రంగానే వుంది. సావిట్లో తాతయ్యా నేనూ చదరంగం బల్ల దగ్గర కూచున్నాం. ఆట మంచి రసకందాయంలో వుంది. అంతా చుట్టూ మూగి ఎవరికి తోచిన ఎత్తు వాళ్లు గట్టిగా నలుగురూ వినేటట్టు చెప్పుకుపోతున్నారు.

సుభద్రం, శంకరం సైకిళ్లు దిగేరు.

"ఏం బాబూ ఎక్కడ నుండి రావడం?" అని నరసింహరాజుగారు తెలిసే పలకరించేరు.

ఆట ఆపి అంతా అటు తిరిగేం.



"ఎండలో వచ్చేరు విశేషం తాతా," అని తాతగారు శంకరాన్ని పలకరించేరు. తాతగారికీ తెలుసు అసలు వాళ్లెందుకొచ్చిందీను.

''పెళ్లికి చెప్పడానికొచ్చినట్టుంది,'' అన్నారు ముభావంగా రాంభద్ర్రరాజుగారు.

ఇహ దాచడం ఎందుకని పెద్దవారైన తాతగారితో, 'వాళ్ల పెత్తండ్రి కూతురు లక్ష్మీదేవిని శ్రీ రాజా కలిదిండి నీలాద్ర్రరాజు మావగారి సుపుత్రుడు వరహాలరాజు బావకిచ్చి, వచ్చే శనివారం ఉదయం 6 గంటల 32 నిమిషాలకు వారి స్వగృహంలో వివాహం జరిపించడానికి పెద్దలు నిశ్చయించినారని– మిమ్మల్నందర్నీ శుక్రవారం నాటికే దయచెయ్యవలసినదిగా శ్రీ పెద బావాజీగారు మనవి చెయ్యన్నార,'ని సుభద్రం చెప్పేడు.

"దానికేముంది, తప్పకుండా వస్తామని మీ పెద బావాజీతో చెప్పు," అని తాతగారు సెలవిచ్చేరు.

"పెళ్లికి ఏటపోతుల్ని ఏమాత్రం జాగ్రత్త చేసేడోయ్ మీ పెదబావాజీ?" అన్నారు భోజనప్రియులైన బంగా ర్రాజుగారు.

"తమ దయవల్ల వాటికేం లోటు రానీంలెండి," వెంటనే అందుకున్నాడు శంకరం.

అంతా ఘొల్లున నవ్వుకున్నాం.

శంకరం సుభద్రానికి మేనత్త కొడుకు. వాళ్లిద్దర్నీ కూర్చోమని ఫలహారం, మంచినీళ్లూ తీసుకొచ్చి యిచ్చేను. వాటిని పుచ్చుకుని పెళ్లికి తప్పకుండా రావాలని అందరితోనూ పేరుపేరున మరీమరీ చెప్పి సెలవు తీసుకుని వెళ్లిపోయేరు.

"ఇంట్లో చెల్లెలి కొడుకు శంకరం వుండగా దూరపు సమ్మంధాలకు పోయేదేవిటి చెప్మా," అన్నారు నరసింహ రాజుగారు.

"ఈ పెళ్లికొడుకు ఏం చేస్తున్నాడు బాబూ," అని ప్రశ్నించేరు తాతగారు.

"చిత్తుగా డబ్బుంది. మెడ్రాస్‌లో వున్నాట్ట," అన్నాను ఏదో కొంత తెలిసినట్టు.

తాతగారు చదరంగం ఎత్తుల్లో పడి, ఏమాత్రం ఆస్తి పాస్తులున్నాయి, అక్కడేం జేస్తున్నాడు అన్న వివరాల్లోకి పోలేదు.

'బ్రతుకుజీవుడా,' అనుకున్నాను.

"ఏమిటో శక్తి తగ్గిపోతూంది. వారంతా పెద్దపెట్టున తర్లొస్తారనుకుంటాను. ఈ పెళ్లికి తప్పకుండా వెళ్లాలనే వుంది– ఏమోయ్ పెదబాబూ నీ సవారీబండికి రంగులు వేయించడం అయిందేవిటి? నలుగురం సరదాగా వెళ్లొద్దాం," అన్నారు తాతగారు.

"యివాళే పూర్తిచేసేం. మధ్యాహ్నం శనగలు పంచి పెట్టిద్దామనుకుంటున్నాను. తప్పకుండా వెళదాం తాతయ్యా," అని వప్పుకున్నాడు పెదబాబు.

తిరిగి అంతా చదరంగంలో మునిగిపోయేం.



ప్రముఖ కథారచయిత పూసపాటి కృష్ణంరాజు 1928, ఆగస్ట్ 20న విజయనగరం జిల్లా ద్వారపూడి గ్రామంలో జన్మించారు. 1948లో ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ (జమిందారీ రద్దు చట్టం) వల్ల ఆస్తులు పోయినా, అభిజాత్యాలు పోని రాజుల కుటుంబాలను దగ్గర నుంచి చూసారు. అవే కథా వస్తువులుగా కథలు రాసారు. రాసినవి కొన్ని కథలే అయినా అన్ని కథలూ పాఠకాభిమానాన్ని చూరగొన్నాయి. 'దివాణం సేరీవేట', 'సీతాలు జడుపడ్డాది' కథాసంపుటాలు ప్రచురించారు. విశాఖ కాల్టెక్స్ రిఫైనరీ, మద్రాస్ రిఫైనరీస్‌లలో పైప్‌లైన్ నిర్మాణాలలో ప్రముఖ పాత్ర వహించారు. నటుడు, నాటక రచయిత, నాటక ప్రయోక్త కూడా. 18 నవంబర్ 1994న 66వ ఏట మరణించారు.

ఆడపెళ్లివారి వూరు మా గ్రామానికి సరిగ్గా రెండు క్రోసుల దూరంలో వుంది. పెళ్లి రేపనగా ఆ మధ్యాహ్నం ఎండ చల్లబడ్డ తరువాత సవారీబళ్లు పూసుకుని అంతా ప్రయాణం అయ్యాం.

నేనూ తాతగారూ కొత్తగా రంగులు వేసిన పెద బాబు మైసూరెడ్ల బండిలో చదరంగంబల్ల పెట్టుకుని కూర్చున్నాం. పెదబాబు మొతాల్న కూర్చుని ముగు దాళ్లు చేత్తో గట్టిగా పట్టుకుని, 'ఏహేయ్' అని ఎడ్లను ఉరికించేడు. పాలికాపు ఎగువన పరుగెడుతూంటే బళ్లన్నీ ఒకదాని వెనుక ఒకటి సాగిపోయినై.

పెళ్లివారి ఊరు చేరుకోవడానికి మాకట్టే వ్యవధి పట్టలేదు. సావిటి దగ్గర బళ్లు నిలిపి అంతా దిగేం. పెళ్లి ఏర్పాట్లన్నీ పెద్ద పటాటోపంగా జరిగినట్టే వున్నాయి. సావిటి ముందు పెద్ద పందిరి, ఎక్కడ చూసినా మావిడాకు తోరణాలు, రంగుల గొలుసులూను. రాట్లకు రంగు కాగితాలు చుట్టేరు. పందిట్లో కట్టిన కాగితపు బుట్టలు గాలికి రెపరెపలాడుతుంటే చూడముచ్చటగా వుంది.

పెళ్లికుమార్తె తండ్రిగారూ, పినతండ్రిగారూ వచ్చి మమ్మల్ని దయచెయ్యమని ఆహ్వానించేరు. పరుపులూ పెట్టెలూ బంధువుల కోసం ప్రత్యేకం ఏర్పాటుచేసిన బసలో దించమని పెదబాబునైకర్లకు పురమాయించేడు.

సుభద్రం వచ్చి, "స్టేషనుకి పంపిన బళ్లు చాలవేమో మన బళ్లు కూడా పంపిస్తే బావుండును," అన్నాడు నసుగుతూను.

"దానికేవుంది, తప్పకుండా వెంటనే పంపిద్దాం," అని పెదబాబు పాలికాపుల్ని పిలిచి జాగ్రత్తగా బళ్లు తీసుకుని స్టేషనుకి వెళ్లిరమ్మని చెప్పేడు.

"విడిది ఎక్కడ ఏర్పాటు చేయిస్తున్నారోయ్," అని తాతగారు అడిగేరు.

"హస్తబల్లో అంతా శుభ్రం చేయించి జంబు ఖానాలూ చాపలూ పరిపించేం తాతయ్యా," శంకరం తండ్రిగారు అప్పల నరసింహరాజుగారు చెప్పేరు.

"హస్తబల్లో ఏవిటోయ్! లక్ష్మీవిలాసంలోనో, మోతీ మహల్లోనో చెయ్యవలసింది," అన్నాడు తాతగారు.

"ఏదో అంతా యిదే బావుంటుంది, హాయిగా గాలి వేస్తుంది, అంటే సరే అన్నాను," అన్నారు పెద్దవారైన తాతగారి దగ్గర నీళ్లు నముల్తూ పెళ్లికొమార్తె తండ్రిగారు.

"బాగానే వుంది!" అన్నారు తాతగారు గుంభనంగా.



రెండు నిమిషాలు నిశ్శబ్దంగా అంతా వుండి పోయేరు. తరువాత ఎవరి పనులు వాళ్లు గుర్తొచ్చి పెళ్లి పెద్దలంతా హడావిడిగా వెళ్లిపోయేరు.

సావిట్లో పెదరాజుగారి సరసను కూర్చుని తాత గారు చదరంగం మొదలెట్టారు.

అనుకున్న వేళకు రైలు రావడంతో మొగపెళ్లి వారంతా బళ్లు దిగేరు. కాని అనుకున్నంతమంది తర్లి రాలేదు. బళ్లు చాలామటుకు వట్టివే తిరిగొచ్చినై. మొగపెళ్లి వారి బసలో అంతా స్నానాలు చేసి బట్టలు వేసుకుని పెళ్లికొడుకుని ముస్తాబు చేసి విడిదికి బయల్దేరే వేళకి ఆరుగంటలు దాటింది.

యీలోగా ఆడపెళ్లివారంతా అటు తిరిగీ ఇటు తిరిగీ నిలువుచాకిరీ చేసేరు.

పెళ్లికొడుకుని ముత్యాలపల్లకీలో కూచోబెట్టి బాజా భజంత్రీలతో తీసుకొచ్చేరు. పెళ్లికొడుకు విడిదిలో కూచున్న తరువాత ఆడపెళ్లిఆరంతా కలిసి విడిదిలోకి వెళ్లేరు. మొగపెళ్లివారంతా నిలుచుని ఒకర్నొకరు చేతులు చూపిస్తూ దయచెయ్యడంటే దయచెయ్యండని గౌరవించు కున్నారు. తలపాగాలు చుట్టుకుని తిలకం దిద్దుకుని యిస్త్రీ మడతలు నలక్కుండా విడిదిలో వేసిన తివాసీ మధ్యకు నెట్టి మర్యాదగా అంచులమీద కొర్నొకరు అంటకుండా జరిగి కూర్చున్నారు. బంగార్రాజు యింతవరకూ మడత నలక్కుండా దగ్గరగా చుట్టచుట్టి చంకనుపెట్టి తెచ్చిన జరీ కండువా దులిపి సాపు చేసుకుని భుజం మీద వేసు కున్నాడు.

పురోహితులు లగ్నపత్రాలు చదివేరు. పనసలు దొర్లించేరు. రెండు పక్షాల తరఫునా సత్కారాలు జరిగినై. విడిది చుట్టూ గ్రామంలో వున్న చిన్నా పెద్దా చేరి మండపం కట్టి పెళ్లికొడుకునీ పెళ్లివారినీ చూసి సెభాస్ అన్నారు.

పెళ్లికుమారుడు పెట్రోమేక్సు లైటు వెలుగులో చెమ్కీ కోటు, జరీ తలపాగా 'జీ గాపర్ ఫేస్' మెరుస్తూంటే, మెత్తని పరుపుమీద దిండ్లను ఆనుకుని ఎదురుగా వున్న చూపుటద్దంలో ప్రతిబింబం చూసుకుంటూ, రాచఠీవితో కళకళలాడుతున్నాడు. అతని చుట్టూ వెండిపళ్లేలతోనూ ఇత్తడి పళ్లేలతోనూ తెచ్చిన ఫలహారాలు 'ఘుమ్ము'న పరిమలాలు విరజిమ్ముతున్నాయి. పెళ్లికొడుక్కి రెండు వేపులా తోటి పెళ్లికొడుకులు సురవాలూ సేర్వాణీలూ బిగించి చిలకపచ్చ రంగు తలపాగాలు చుట్టుకుని బొమ్మల్లా కూచున్నారు. యిద్దరూ ఒక్క పోలికనే వున్నారు.

"వడ్డన్లు అయినాయి. భోజనాలకి దయచెయ్యండి," అని లోవిట్లోంచి కబురొచ్చింది.

పెట్రోమేక్సు లైట్లతో సహా అంతా పొలోమని భోజ నాలకి వెళ్లిపోయేం.

వంటకాలన్నీ రుచికరంగానే వున్నాయి. తాతగారికి మాత్రం యీ శాకాహారం పడినట్టు లేదు.

"పూతచుట్టలు మా బాగున్నాయండీ," అని నా ప్రక్క కూచున్న పడమటరాజుగారు పాస్ చేసేరు. భోజనాలయిం తరువాత తాంబూలాలు వేసుకుని బసలకు చేరుకున్నాం.

"ఏవిటో బొగపెళ్లివారు కొంచం తక్కువగా కనిపిస్తున్నారు!" అన్నారు తాతగారు. గూఢార్థం నాకేం కనుపించలేదు.

"దూరంకదూ అందుకని ఏదో తగుమాత్రం వచ్చుంటారు," అన్నాను.

"అదేవిటి? మా రోజుల్లో మాత్రం దూరపు చుట్టరికం చెయ్యలేదూ? చినబాబు పెళ్లికి ముప్పై కార్లలోనూ ఇరవై బస్సుల్లోనూ తర్లి వెళ్లేం. ఆ సప్లయిలేమిటి, ఆ మర్యాదలేమిటి..." అన్నారు తాతగారు ఆవులిస్తూను.

"తెల్లవారుజామున లేపండి తాతయ్యా కళ్యాణ మండపంలోకి వెళదాం," అని చెప్పి తాతగారికి నిద్రా భంగం రాకుండా వుండాలని లేచి దూరంగా చతుర్ముఖ పురాణంలో వున్న సుభద్రం, శంకరం వాళ్ల దగ్గరకు వెళ్లి నేనూ ఒక చెయ్యి కలిపేను.

'రాజ్జాకీ మూడు పొళ్లూ మారానూ,' ఎత్తి మూడు బేస్తులూ పంపకం పెట్టేను.

"నీకెందుకురా యీ తద్దినం. సత్తెప్ప ఎత్తులూ నువ్వూనూ," అన్నాడు శంకరం. అలిగి ఆట మానుకుని వెళ్లి పడుకున్నాను.

అనుకున్నట్టూ తెల్లవారుజామున నాలుగుగంటలకే తాతగారు లేచిపోయేరు నిద్దర ముంచుకొస్తున్నా. నేను కూడా లేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చెయ్యడానికి వెళ్లేను.

వసారా ప్రక్కనే గొఱ్ఱెపోతుల్ని చంపి చర్మాలు తీస్తున్నారు. బంగార్రాజూ, రాంభద్ద్రరాజూ కత్తిపీటలు వేసుకుని చాపల ముందు కూచున్నారు. బంగార్రాజుని చూసి నవ్వుకుంటూ స్నానం చేసి బట్టలు వేసుకుని చదరంగంబల్ల పట్టుకుని తాతగారితో సహా కళ్యాణ మండపం వున్న నాలుగిళ్ల భవంతి చేరుకున్నాను.

అప్పుడే బంధువులతో కళ్యాణమండపం, నాలుగిళ్ల భవంతీ నిండిపోయేయి. పురోహితులు లయబద్ధంగా మంత్రోచ్చారణ చేస్తున్నారు. భజంత్రీమేళం ఎడతెరిపి లేకుండా మోగిపోతూంది.

పెళ్లికుమార్తె తాతగారు హుక్కా పీలుస్తూ మా తాతగారినీ చదరంబం బల్లనీ ఆహ్వానించారు. యిద్దరూ చిన్నప్పటి నుండీ చదరంగంలో జమాజట్టీలే. తాతగారే ఎత్తు వేసేరు. నేను దగ్గర కూచుని ఆసక్తితో దీక్షగా ఎత్తులు చూస్తున్నాను.

శంకరం వచ్చి పిలుస్తే లేచి వెళ్లేను. సుభద్రం, శంకరం, నేనూ కలిసి వెండి పళ్లేలలో అమర్చిన అత్తరు తాంబూలాలూ, కర్పూరపు పుల్లలూ తలా ఒకటీ యిచ్చి పన్నీరు చల్లేం. చందన తాంబూలాది సత్కారాలన్నీ యధావిధిగా జరిగిపోయినై.

దక్షిణపు గదిలో అవిరేడు దించేరు. గదంతా పిల్లలతోనూ పేరంటాల్లతోనూ నిండిపోయింది. తలుపుకి కొంచం సందు చేసుకుని పేరంటాళ్లంతా ఒకరిమీద ఒకరు పడి కళ్యాణమండపంలో జరుగుతూన్న తంతు చూస్తున్నారు. గది దాటి రావడానికి శక్యం కాదు. మండువా నిండా రాజులే.

పెళ్లిపీటల మీద కూచుని పెళ్లికొడుకు హోమం చేస్తున్నాడు. పెళ్లికూతురు చుట్టూ తెర వేసి పట్టుకున్నారు. చెట్టంత విసినకఱ్ఱకు చుట్టూ జూలు కుట్టి ఇంటి మంగలి విసురుతున్నాడు. ముహూర్తం సమీపిస్తోంది.

పెళ్లికొడుకు మేనమావ సూరపరాజుగారు బుగ్గ మీసాలు దువ్వుకుంటూ తలపాగా ఎగరవేసుకుంటూ వచ్చి పెళ్లికొడుకు చెవులో ఏదో చెప్పేరు. పెళ్లికొడుకూ ఆయనా కలసి ఏదో గుసగుసలాడుకుంటున్నారు.

శంకరం తండ్రిగారు సుభద్రాన్ని దగ్గరకు పిలిచి, "ఏవిటి బాబూ ఆ మీసాల మహారాజు పెళ్లికొడుకు చెవి కొరికేస్తున్నాడు," అన్నారు హాస్యధోరణిలో.

"ఏవుందీ గౌరీదేవిని ఎలా సంగ్రహించుకు పోవడమా అని ప్లాను వేసుకుంటున్నట్లున్నారు," అన్నాడు పెదబాబు.

"ఆ పప్పులేం వుడకవు. మా తమ్ముడ్ని సన్నికలు పొత్రం భద్రంగా చూడమని కాపలా పెట్టేనులెండి," అని శంకరం హుషారుగా చెప్పేడు.

"అవునర్రోయ్, అదేకాదు ఆ దుక్కిపూజ, కొబ్బరి బొండం, రోకలీ అవన్నీ చూడమను. పెళ్లి దగ్గర సామగ్రిలో ఒక్క పూచికపుల్లైనా పెళ్లికొడుకుతో వెళ్లడానికి వీల్లేదు జాగ్రత్త," అని చెప్పి హెచ్చరించేరు.

పెళ్లికొడుకు చెవి నుంచి వూడిపడ్డ సూరపరాజు గారు గొంతు చించుకుంటూ, "ఆపండి సిద్ధాంతిగారూ మీ మంత్రాలు," అని 'ఘుర్జిం'చేరు. ఆ కేకతో వాయిద్యాలు కూడా ఆగిపోయినై.

"యీ పెళ్లి జరగడానికి వీల్లేదు. సూరపరాజంటే ఏవనుకున్నారో," అని చిందులు తొక్కడం ప్రారంభించారు.

వాతావరణం అంతా స్తంభించిపోయింది. అంతా ఆశ్చర్యపోయి చూస్తున్నారు. ఎవరికీ ఏమీ అర్థంకావడం లేదు. తెల్లముఖాలు వేసి ఒకర్నొకరు చూసుకుంటున్నారు.

కంకణం కట్టుకున్న పెళ్లికుమారుడు పీటల మీద నుండి లేచిపోయేడు.

"డబ్బులేని దర్జాలూ మెహర్బాణీలూ ఎందుకూ? సాంప్రదాయంట! సాంప్రదాయం మాకూ వుంది చచ్చినంత. మా తాతలంతా మహరాజులే. అదేం పనికి రాదు. అనుకున్నట్టూ పదిహేనువేలూ నగదు చెల్లించ వలసిందే. యిచ్చుకోలేకపోతే చెప్పండి వెళ్లిపోతాం," అన్నాడు పెళ్లికొడుకు.

చదరంగం ఆడుతోన్న తాతగారు 'అవ్వ' అని నోరు నొక్కుకున్నారు.

'డబ్బు కట్నం కాబోలు. తన కాలంలో యిలా ఏ పెళ్లైనా జరిగిందా! పెళ్లికొడుకు పీటలమీద కూర్చుని నోరు కదపడమే! హద్దూపద్దూ లేనట్టుంది. పైగా సాంప్రదాయం అంటాడు! చదువుకున్నాట్ట చదువు. ఎందుకూ నామోషి కూడా,' అనుకున్నారు తాతగారు.

"క్షమించాలి, అన్న సమయానికి లెఖ్ఖ జతపడ్లేదు. తప్పకుండా యిచ్చుకుంటాను. ముందీ తంతేదో కానివ్వండి," అని పెళ్లికుమార్తె తండ్రిగారు సూరపరాజు గారి రెండు చేతులూ పట్టుకున్నారు.

"అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్నాడు. అదేవీ పనికిరాదు– గతిలేకపోతే మానుకోవాలి. ముందు డబ్బు పడితేనే శుభకార్యం జరుగుతుంది. అంతే," అని పెళ్లికొడుకు పెళ్లరుగు దిగిపోయేడు.

'వీడు రాచపుట్టుకే పుట్టాడా!' అనుకున్నాడు తాతగారు.

"కట్నం యిస్తున్నామన్నట్టు మా వెధవ నాతో చెప్ప లేదండీ," అంటూ చదరంగం విడిచిపెట్టి లేచి వెళి పోయేరు పెళ్లికుమార్తె తాతగారు.

బంధువులందరిలోనూ పెద్ద కలకలం బయల్దేరింది. పెళ్లికుమారుడితో వచ్చిన పెద్దా చిన్నా ఎందులోనూ కలుగజేసుకోవడంలేదు. పెళ్లికుమార్తె తండ్రిగారికి ముచ్చెమటలూ పోసినై. పెళ్లికొడుకెంత మాటన్నాడు! నలుగురిలోనూ పరువు పోయీటట్టుంది. ఎలాగ?

చరచర లోవిట్లోకి వెళ్లేరు. బొట్టుపెట్టె తెరచి వున్న నోట్లకట్టలన్నీ పెళ్లి దులిపి తీసుకొచ్చేరు.

డబ్బు సూరపరాజుగారి కందిస్తూ, ''యీ ఐదువేలూ వుంచండి. మిగతా లెఖ్ఖ జతపడగానే యిచ్చుకుంటాను," అన్నారు.

"మీరేం పుచ్చుకోకండి మావయ్యా! యీ జత పడ్డాలూ లేకపోడాలూ నాకనవసరం. ఆ మాట ముందే ఏడుస్తే జతపడింతరువాతే వద్దం, అనుకున్నట్టూ అక్షరాలా జరగాలి. డబ్బు ఒక్క పైసా తక్కువున్నా పనికి రాదు," అన్నాడు పెళ్లికొడుకు.

"ఏదో అంటున్నారు సర్దుబాటు చేస్తామని, ఎందుకు తొందరపడుతున్నావు బాబూ," అని మొగపెళ్లి వారితో వచ్చిన ఒక పెద్దాయన కలుగజేసుకున్నారు.




"తమరు కొంచం నోరు మూయించండి," అని సూరపరాజుగారు ఆయనమీద విరుచుకుపడ్డారు. ఆయన వెంటనే లేచి తిరిగి చూడకుండా వెళ్లిపోయేరు.

శంకరానికీ సుభద్రానికీ చిర్రెత్తుకొచ్చింది. పెద్దలంతా చుట్టూ వుండిపోయేరు. ఏవిటి చెయ్యడం? కాలుగాలిన పిల్లుల్లా తిరుగుతున్నారు. గదిలో పేరంటాళ్లంతా విడ్డూరంగా మూతులు విరుచుకుంటున్నారు. పెళ్లికుమార్తె తండ్రిగారు కుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్నారు.

తమ్ముడి దగ్గరకొచ్చి, "ఎక్కడైనా లెఖ్క జత పడుద్దంటావా?" అన్నారు.

తమ్ముడు ఉగ్రరూపం దాల్చేడు. కళ్లు చింతనిప్పుల్లా వున్నాయి.

"చాలు మీ పెద్దరికం," అని బావమరిదివైపు ఒక్క చూపు చూసేడు.

"కుదురుతుంది కుదరకేం. మీరక్కడే వుండండి," అని పెళ్లికుమారుడ్ని సమీపించేరు తమ్ముడుగారు.

బావమరది అప్పల నరసింహరాజుగారు, "వాయించండ్రా భజంత్రీలూ, సిద్ధాంతిగారూ మీ మంత్రాలు కానివ్వండి, యీ పెళ్లి ఎలా జరక్కపోతుందో మేం చూస్తాం," అన్నారు.

"బాబూ మర్యాదగా పీటలమీద కూర్చో, లేకపోతే పరువు దక్కదు," అన్నారు పెళ్లికూతురి పినతండ్రిగారు.

"లేకపోతే ఏం చేస్తారేవిటి? యీ మోటు వ్యవహారం నాదగ్గర సాగదు," అన్నాడు పెళ్లికొడుకు ధైర్యంగా.

"అదేదో చూద్దాం," అని శంకరం, సుభద్రం కోసం చూసేరు. వాళ్లు కనుపించలేదు.

"పెదబాబూ! నాలుగు తలుపులూ ముయ్యమ్మా యిదేదో చూస్తాట్ట వీడు," అని ఆజ్ఞాపించేరు పినతండ్రిగారు.

వెంటనే నాలుగు తలుపులూ మూసుకుపోయినై. పెళ్లికొడుకుని తర్లించుకొచ్చిన వారందరికీ గుండెల్లో బెరుకు పట్టుకుంది. ఎంతో క్లుప్తంగా వచ్చేరు. చతురంగ బలాలేవీ తెచ్చుకోలేదు. ఆయుధాలసలే లేవు. యిక్కడ స్థానబలం విజృంభించింది. దూరాభారం నుండొచ్చేరు. రోషాలతో కుళ్లిపోతున్నారు. ఎక్కడ కూర్చున్న వాళ్లక్కడే కూర్చున్నారు. గట్టి చీక్కే తెచ్చిపెట్టుకున్నారు. ఏం చెయ్యడమా ఎవరికీ ఏమీ పాలుపోవడంలేదు.

పెళ్లికుమార్తె మావగారూ పినతండ్రిగారూ కలిసి సూరపరాజుని ఒక్క తోపు తోసి పెళ్లికొడుకుని అమాంతం ఎత్తి ఒక్క కుదుపుతో పీటలమీద కూర్చోపెట్టేరు.

కళ్యాణమండపం చుట్టూ చేరిన పిల్లలంతా అదిరిపోయేరు. పౌరోహితులు ఒక్క గుక్కలో మంత్రాలందుకున్నారు. రాజుల ముఖాలలో రౌద్రం, శౌర్యం వుట్టి పడిపోతున్నాయి. వాయిద్యాలు అనేక శ్రుతుల్లో మోగుతున్నాయి. పెళ్లి చూడ్డానికొచ్చిన వాళ్లంతా నోళ్లు గాలికి విడిచిపెట్టి చూస్తున్నారు.

'ఏమిటీ కంగాళీచట్రం,' అనుకున్నారు తాతగారు.

అవిరేడు గదిలో నుండి ఒక్కసారి వంద కంఠాలు మ్రోగేయి. కొంపలంటుకున్నంత గోల వినిపించింది. నలుగురం తలుపులు తోసుకుని వెళ్లేం.

శంకరం, సుభద్రం చెరో తుపాకీ పుచ్చుకుని కళ్యాణమండపం ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆడవారంతా అడ్డుకుని తుపాకీలు లాక్కోవడానికి చూస్తున్నారు. వీళ్లిద్దరూ వాళ్లకు తుపాకీలు అందకుండా మీదికెత్తి వీరావేశంతో చిందులు వేస్తున్నారు.

వీళ్లకు మతులు పోయినై, ఏ అఘాయిత్యం చేస్తారో అని నలుగురం తలపడి, బ్రహ్మప్రళయం మీద తుపాకీలు లాక్కుని అవతలగదిలో పెట్టి తాళం వేసేము.

అవిరేడు గదిలో స్త్రీలంతా నోళ్లు నొక్కుకుని, 'అయ్యో భగవంతుడా,' అని దేవుణ్ణి ప్రార్థించుకుంటున్నారు.

శంకరాన్నీ సుభద్రాన్నీ గదిలో కూర్చోపెట్టి తిరిగి కళ్యాణమండపం చేరి గుండెల మీద చేతులు వేసుకుని, 'హమ్మయ్య' అని కూర్చున్నాను.

ఇంతలో పెళ్లరుగు మీద మళ్లా గొడవ జరిగింది. ఈసారి పెళ్లికుమార్తె చుట్టూ వున్న తెర ఒక్క వూపుతో ఎగిరిపోయింది.

అందరి దృష్టి అటు మళ్లింది. వాయిద్యాలూ మంత్రాలూ కూడా ఆగిపోయినై.

పెళ్లికుమార్తె లేచి నిలుచుంది. ఏడువారాల నగలతోనూ ముస్తాబై యింతసేపూ తల వంచుకుని సిగ్గుతో

కందిపోయింది. ఇప్పుడందర్నీ తలెత్తి చూసి ఒక్క తృటిలో గిరుక్కున వెనుదిరిగి అవిరేడు గది తలుపులు తోసుకుని వెళ్లి పేరంటాళ్ల మధ్య పడింది. పెళ్లికుమార్తె ననుసరించి తల్లిగారు కూడా వెళిపోయేరు.

తాతగారికిదేం అర్థంకాలేదు. ఇంతమంది రాజుల్లోనూ పరువూ ప్రతిష్ఠా మంటగలిసేయి. 'ఏమిటీ దొమ్మరి మేళం! వెధవ సంత,' అనుకున్నారు.

తక్కినవారంతా నిర్ఘాంతపోయి స్తంభించిపోయేరు. ఐదు, పది, పదిహేను, అరగంట గడిచింది. ఏ విషయం తేల్లేదు. సిద్ధాంతిగారు ముహూర్తం దాటిపోతుందన్నారు.

"దాటిపోతే పోనీయండి. రాజుగోరి మాటకేటి. నోగిట్లో సిన్నమ్మిగోరు యీ పెళ్లికొడుకుని సేసుకోడాని కొప్పుకోడం నేదని సెప్పి రమ్మని అయ్యలంతా నన్నంపినారు," అని దాసీ చిట్టెమ్మ వర్తమానం తెచ్చింది.

"ఇదేవిటిది! ఈ యెత్తు మరీ పసందుగా వుందే!" అని తాతగారు చదరంగం బల్లకు అతుక్కుపోయి చూస్తూ వుండిపోయేరు.

పెదబాబు తలుపులన్నీ బాగుగా తెరిచేడు. పెళ్లివారంతా ఒకరితో ఒకరు చెప్పకుండా పెళ్లరుగంతా ఖాళీచేసి చల్లగా జారుకున్నారు. పెళ్లికొడుకు ఎలా వెళ్లేడో తెలీదుగాని ఆ వూళ్లో మాత్రం వీళ్లకు నిలువెత్తు బంగారం పోసినా బండి రొకలేదు. ఆడపెళ్లివారు ఏడుపులతో భోజనాలు చెయ్యకపోయినా బంగార్రాజు మట్టుకు పెళ్లి భోజనం వదల్లేదు. ఏటపోతులన్నీ ఖర్చైపోయినై. సాయంకాలానికి అంతా ఇండ్లకు తిరిగొచ్చేం.

వస్తూన్నప్పుడు బలగంలో రెండు బంట్లు ఎక్కడో పోయేయని దారిపొడుగునా తాతగారు నొచ్చుకుంటూనే వున్నారు.

*ఆంధ్ర వారపత్రిక, 22 జులై 1959*







# అలా సెలవు తీసుకుంటా మనిషి

మా బలభద్రపురంలోలాగా చాలా చిన్న స్టేషనది. భోరున కురుస్తున్న వర్షం, ఆగకుండా వీస్తున్న గాలి.

అంతలో వచ్చాగిన పాసింజరు బండి, రెండు నిమిషాల తర్వాత కదిలెల్లిపోతుంటే చేత్తో బేగ్‌తో పరుగెట్టుకుంటా వచ్చిన రాజ్‌కుమార్ తన ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ పట్టుకుని తలుపు తోసుకుంటా లోపలి కొచ్చాడు.

అద్దాంల్లోంచోసారి బయటికి తొంగిచూసి తడిసి పోయిన తన నల్లటోపీని కొక్కానికి తగిలించేకా మోచేతికి తగిలిన కూజా అందుకుని రెండు గుక్కలు నీళ్లు తాగి, రెండడుగులేస్తే మెత్తటి పరుపు, దుప్పటి పరిచున్న కాట్.



దాని ఎదురుగుండా ఉన్న ఇంకో కాట్ మీద ఆద మరచి నిద్రోతుంది మీనాకుమారి. ఆమె ముఖంలోకి చూసిన రాజ్‌కుమార్ ఎంతందంగా ఉందీ మనిషి అను కుంటా తన మంచంమీద కూర్చుని ఇందాక పరుగెట్టు కుంటా వచ్చినప్పుడు ఎడంకాలికి తగిలిన దెబ్బకి జేబు లోంచి తీసిన తెల్లకర్చీఫ్‌తో కట్టు కట్టు కుంటున్నోడల్లా రైలు కుదుపుకి ఆ మీనాకుమారి ఇటుపక్కకి తిరిగినప్పుడు దుప్పటిలోంచి బయటపడ్డ ఆ కుడికాలి పాదాన్ని మువ్వల పట్టాల్నీ మతిపోయినోళ్లా చూస్తుండిపోయేడు.

రైలు కుదుపుకి లయబద్ధంగా కదుల్తున్న మువ్వల పట్టాలు ధిం...ధినా... ధిం...ధినా అంటా చప్పుళ్లు చేస్తున్నాయి. రెప్పార్పకుండా ఆ పట్టాల పాదాల్నే చూస్తున్న ఆ రాజకుమార్‌కి ఆమె ఒళ్లో పడున్న డైరీ అందుకుని తిరగేస్తే రంగులపిట్ట ఈక మార్క్ పెట్టున్న ఆవాళ్టి పేజీలో– Disgusting ourselves as beggars we see the spectacle at every step day after day.

చదివిందే మళ్లీ మళ్లీ చదివిన అతని ముఖంలో రంగుల మార్పు.

కదుల్తున్న పట్టాల శబ్దం వింటా ఆ పాదాల్ని చూస్తా అలాగుండిపోయేడు.

రకరకాల స్టేషన్లలో ఆగి కదుల్తుందా రైలుబండి.

తెల్లారింది. హాయిగా నిద్రలేచినా మీనాకుమారి అద్దాల కిటికీలోంచి ఆనందంగా చూస్తుంది.

ఎర్రటి సూర్యోదయం, చల్లటిగాలి, పరుగెడుతున్న ప్రకృతి.

ఆమె కాలివేళ్ల మధ్య ఉన్న ఉత్తరం మడతని చిత్రంగా చూస్తా అందుకుని విప్పింది... అర్ధరాత్రి మీ కంపార్ట్‌మెంట్లోకొచ్చినందుకు క్షమించండి.

మీ అందమైన పాదాలు చూసేను.

దయచేసి వాటిని నేలమీద పెట్టకండి. దుమ్మూ ధూళి అంటుకుని మాసిపోతాయి.

ఇట్లు

మీ

సాటి ప్రయాణికుడు

పక్క కాట్ వేపు చూసింది మనిషి లేడు. దుప్పట్లు నలిగున్నాయి.

ప్రయాణంలో రాత్రినించీ ఎన్ని స్టేషన్లు దాటామో, ఈ ఉత్తరం రాసిన మనిషి ఏ స్టేషన్లో ఎక్కి ఏ స్టేషన్లో దిగిపోయేడో ఆలోచిస్తా మధ్యమధ్యలో ఇష్టంగా తన పాదాలు చూసుకుంటుంటే ముందు ముందుకెళ్తుందా రైలుబండి.

అతనా ఉత్తరంలో రాసిన వాక్యాలే మళ్లీ మళ్లీ గుర్తు చేసుకుంటా ఒకానొక తన్మయత్వానికి లోనయిన మీనా కుమారి మనసునిండా అతనే... జీవితంలో మొట్టమొదటి సారి ఒక అనుభూతి.

చిత్రమేంటంటే వాళ్లింటి వెనకే ఉన్న పట్టాల మీంచి రైలు వెళ్తున్నప్పుడల్లా తన మనసులో చాలా చిత్రంగా గొప్ప రసానుభూతిని కలిగించే కదలికలు. చేస్తున్న పన్లన్నీ వదిలేసి కిటికీ దగ్గరకి పరుగెట్టుకుంటా వెళ్లి ఆ పట్టాలమీం చెళ్తున్న రైలుబండినే చూస్తుంది. చూస్తానే వుండిపోతుంది.

ఈ సన్నివేశాలన్నీ కమల్ అమ్రోహీ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన పాకీజా సినిమాలోవి. అసలే అద్భుతమైన మీనా కుమారి ఆ సినిమాలో మహాద్భుతంగా సంచరిస్తుం టుంది.

*

గోమతి కె కినారె... మెహెందీలో నాట్యగత్తె గంగ. అనుకోకుండా అనాథయిపోయిన ఒక కోటీశ్వరుడి కొడుకు గంగకి పరిచయమయ్యాడు. పోనుపోను ప్రాణమై పోయిన ఆ పసివాడి కోసం తన వృత్తి మానేసి, చుట్టూ ఉన్న విటుల్ని వదిలేసి ఆ కుర్రాడ్ని తీసుకుని ఆ వూర్నుంచి ఇంకో వూరికెళ్లిపోయి నానా అవస్థలూ పడతా ఆ పసి వాడ్ని పెంచి పెద్దోడ్ని చేస్తుంది.

ఆ తల్లి తర్ఫీదుతో చాలా గొప్పగా చదువుకున్న ఆ యువకుడు ఒక కోటీశ్వరుడి కుతుర్ని ప్రేమించేడు.

ఎంగేజిమెంటు కార్యక్రమానికొచ్చిన వాళ్లలో ఆనాటి విటుడు గంగని గుర్తుపట్టి నానా హంగామా చేసేడు. దాంతో చాలా అవమానాలకి గురయిన ఆ గంగ ఇతను నా సొంత కొడుకు కాదని మొత్తుకుంటుంది.

ఎవరూ వినరు. విన్నా నమ్మరు.

చివరికి హేపీగా ఎండయ్యే ఆ కథని పక్కనబెడితే సినిమా మొత్తం మీద బొర్రాగుహలో వెలిగే కాగడాలా ఆ గంగ కారెక్టర్‌లో కనిపించే మీనాకుమారి ఒక్కర్తే... ఇదావిడ చివరి సినిమా. ఆ చిట్టచివరి వెలుగుని చూస్తు న్నంతసేపూ రెప్పార్పబుద్ధెయ్యదు.

✻

బంగారపు పట్టాలతో అలంకరించిన పాదాలు. తర్వాత ముఖం, ఆ తర్వాత అందమైన తడి కళ్లు. 'నువ్వు నన్ను చోటి బహు అని పిలు,' అంటా మంద్రమైన స్వరంతో పక్కనున్న గురుదత్‌తో అంటుంది సాహిబ్ బీవీ ఔర్ గులామ్ సినిమాలో.

భర్త చౌధురి కోసం తాగాలని నిర్ణయించుకుంది గానీ ఆ సారా తాగడానికి నరకాన్ని అనుభవిస్తుంది. మొత్తానికి జబ్బు చేసినప్పుడు చేదు అరుకులా పట్టిం చేసేడా భర్త చౌధురి. అలా మొదలైందా అలవాటు. ఆ తర్వాత హద్దులు దాటేసిందా మీనాకుమారి.

ఆవేళ బాగా తాగేసున్న ఆ మీనాకుమారి గురు దత్‌ని దగ్గరికి రమ్మని పిల్చి, 'నన్ను చూసి జడుసుకుంటు న్నావా,' అంటా తూలతా అద్దాల కిటికీ వేపెళ్తా పడతా లేస్తా... ఏ తాగుబోతూ ప్రవర్తించనంత గొప్పగా నటిం చిందా మీనాకుమారి.

ఆమె దగ్గరకొచ్చి, 'ఇంక తాగొద్దు,' అంటా గ్లాసు లాక్కున్నప్పుడు ఆ గురుదత్ చెయ్యి ఆమె చేతికి తగిలింది.

అంతే–

'ఒక పరాయి స్త్రీని ముట్టుకుంటావా?' అంటా చాలా ఆవేశంగా ఆ మీనాకుమారి రెచ్చిపోతా నటించడం గురించి రాతల్లో ఏం చెపుతాం.



తనకి సారా తెమ్మని డబ్బుల్లేక చేతి బంగారపు గాజు తీసి గురుదత్‌కిస్తున్నపుడు పడ్డ స్ట్రగులు.

తాగి ఒకటే రెచ్చిపోతున్న భార్యని చూసిన చౌధురి, 'నా కోసం తాగడం అలవాటు చేసుకున్న నువ్వు ఇంక మానెయ్యి. నేను ఇంటి పట్టునే ఉంటా,'నని బతిమా ల్తుంటే ఎదురుతిరిగిందా భార్య.

ఆ రాత్రి టాంగాలో వెళ్తున్న ఆమెని చంపేసిన శత్రువులు అక్కడెక్కడో కప్పెట్టేసేరు.

చాలాకాలం తర్వాత ఆర్కలాజికల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తూ కూలిపోయిన ఆ కోటలోకొచ్చి తవ్విస్తున్న గురుదత్‌కి ఆ మీనాకుమారి అస్థిపంజరం, ఆమె చేతికున్న గాజూ దొరికాయి.

మీనాకుమారి జీవితంలోనే గొప్ప పాత్ర ఇది. ఆ సినిమాలో ఆమె చేసిన ఈ పాత్రకి ఫిలింఫేర్ అవార్డ్ కూడా వచ్చింది.

*

మధుమతి లాంటి కావ్యం తీసిన బిమల్‌రాయ్ సృష్టించిన మరో గొప్ప సినిమా పరిణీత.

ఆనాటి కలకత్తా వాతావరణంలో శరత్‌చంద్ర ఛటర్జీ చాలా సహజంగా వర్ణించుకుంటాపోయినా లలిత కారెక్టర్ మాత్రమే కనిపించింది తప్ప మీనాకుమారి ఎక్కడా కనిపించలేదీ సినిమాలో.

ఆ మధ్యతరగతి కుటుంబంలో రకరకాల వయసులూ మనసులూ గల ఆ కారెక్టర్ల మధ్య కల తిరుగుతా వాళ్లతోపాటు నాటకం చూస్తున్న లలిత... పరుపు చుట్టూ మూగిన ఆడోళ్లతోపాటు పేకాడ్తున్న లలిత... వంట చేస్తున్న లలిత.

తను చేసే కారెక్టర్లతో పాటు మేకప్పు డ్రస్సుల్లో పాత్రకి తగ్గట్టు జాగ్రత్తలు తీసుకునే మీనాకుమారి ఎంత బాగా అలంకరించుకుంది. తనకిష్టమైన తెలుపు రంగుని ఎంత అందంగా వాడుకుంటా వచ్చింది. అచ్చం బెంగాలీ బొట్టూ, కట్టూ నడకా నడవడికా అచ్చం బెంగాలీ యువతి లలితలాగుంది తప్ప మీనాకుమారిలా ఏమాత్రం లేదు.

*

*బైజూబావ్రా, పింజ్రేకీ పంఛీ, దిల్ ఏక్ మందిర్,* బెనజీర్, పూనాఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ స్టూడెంట్స్ పాఠ్యగ్రంథం అయిన దాయిరా లాంటి ఎన్నో సినిమాల్లో చేసిన మీనాకుమారి టాగూర్ వంశానికి చెందిన మనిషి.

అమ్మమ్మ హేమసుందరిదేవి రవీంద్రనాథ్ టాగూర్ సోదరుడు సుదూర్ టాగూర్ కుతురు. జాదూనందన్ టాగూర్ని పెళ్లాడ్డంతో హేమసుందరీ టాగూరయ్యింది.



భర్త చనిపోయేకా అత్తగారు ఆస్తిపాస్తులివ్వలేదు సరిగదా టాగూర్ అన్న మా ఇంటి పేరు కూడా వదులు కోవాలని శాసించింది.

దాంతో కలకత్తా వదిలేసి మీరట్ వెళ్లిన హేమ అక్కడ నర్స్ ఉద్యోగంలో చేరి ఊర్దూ పత్రికలో జర్నలిస్ట్ అయిన ప్యారేలాల్ శంకర్ అనే క్రిస్టియన్ని పెళ్లి చేసుకుంది.

ఇద్దరు కూతుళ్లు పుట్టేరు. వాళ్లల్లో ప్రభావతి మీనా కుమారికి తల్లి.

ప్యారేలాల్ చనిపోయేకా ఆ మీరట్‌నించి బొంబాయి వచ్చేసి నాటకాల్లో నటిగా డాన్సర్‌గా చేస్తున్నప్పుడు ఆలీబక్షీ అనే సున్ని ముస్లిం పరిచయమయ్యేడు.

1 ఆగస్ట్ 1933న పుట్టిన మీనాకుమారి, వీళ్ల రెండో సంతానం. కొడుకు పుడతాడని ఆశపడ్డ వీళ్లకి ఆడపిల్ల పుట్టేటప్పటికి అనాధాశ్రమంలో వదిలేసొస్తా మనసు పీకడంతో వెళ్లి వెనక్కి తీసుకొచ్చేరు.

డబ్బు సమస్యలు బాగా పెరగడంతో మీనాని ఆరో ఏట విజయ్‌భట్ అనే డైరెక్టర్ దగ్గరకి తీసుకెళ్లేడు ఆలీబక్షీ.

ఆ భట్ డైరెక్షన్‌లో మొదలయిన ఫర్జాంద్ వతన్ అనే స్టంట్ సినిమాలో మొట్టమొదటిసారి వేషమేసింది.

కెమెరా ముందు ఎలాంటి వణుకూ భయం లేకుండా యాక్ట్ చేసేస్తున్న ఆ చంటిపిల్లని చూసి చాలా ముచ్చటపడ్డ విజయ్‌భట్ ఆవేళ లంచ్ టైమ్‌లో దగ్గరకి పిల్చి, "నీ పేరేంటి?" అన్నాడు.

"మెహెజబీన్," అంది.

నవ్వేసిన విజయ్ భట్, "కాదు. కాదు మీనా... ఇవాల్టినించీ నీ పేరు బేబీ మీనా... అర్థమైందా," అన్నాడు.

'అయింది,' అన్నట్టు తలూపి, ఈస్ట్ దాదర్ స్టేషన్ దగ్గర దాదా సాహెబ్ ఫాల్కే రోడ్డులో వున్న రూప్‌తారా స్టూడియో అవతలున్న వాళ్ల గుడిసెలోకెళ్లి, 'ఇవాల్టి నించీ నా పేరు బేబీ మీనా,' అని చెప్పిందాళ్ల అమ్మతో.

బాలనటి నించి ఎదిగి పెద్దయ్యి అదే విజయ్‌భట్ ప్రొడ్యూస్ చేసిన బైజూబావరాలో హీరోయిన్‌గా చేసి హీరోయిన్ మీనాకుమారి అయ్యింది.



స్టూడియోలో షాట్ గాప్ వచ్చినప్పుడు ఒక మూల కెళ్లి చదూకుంటా వుండేది. ఊర్దూలో చాలా గజల్లు రాసి అచ్చు వేయించింది. ఆ తర్వాత ఖయ్యాం మ్యూజిక్‌లో ఆమే పాడితే ఎల్.పి. రికార్డులుగా రిలీజ్ చేసేరు.

టైఫాయిడ్ జ్వరమొచ్చి సగానికి సగం చిక్కిపోయిన మీనాకుమారి గాలి మార్పుకి మహాబలేశ్వర్ వెళ్లింది. అక్కడ కొన్నాళ్లుండి తిరిగొచ్చేటప్పుడయిన యాక్సిడెంటులో ఎడమ చేతికి బాగా దెబ్బలు తగిలి ఉంగరం వేలూ చిటికెన వేళ్లలో నరాలు ఒంకర్లు పోయినియ్యి.

ఆ వార్త తెల్సిన కమాల్ అమ్రోహి ఢిల్లీనించి పునాలోని హాస్పటల్‌కొచ్చి మీనాని పలకరించడంతో గొప్ప రిలీఫ్ ఆమెలో. అతని కారెక్టర్ బాగా నచ్చడంతో లవ్‌లో పడిపోయింది.

రాత్రి తొమ్మిదింటినించి తెల్లారేదాకా ఫోన్లలో మాటాడుకుంటానే వుండేవారు. అలా మాటాడుకునేటప్పుడు అతని అసలు పేరు పక్కనబెట్టి 'చందర్' అంటా పిల్చేది. అతనేమో 'మంజూ... మంజూ' అనేవాడు.

మహల్ సినిమా టైములోనే కమల్ మీద మనసు పారేసుకున్న మధుబాల, "నీ భార్యాబిడ్డల్ని వదిలేసి నా దగ్గరకొచ్చేస్తే మూడులక్షలిస్తాను," అంది.

నవ్వేసిన కమాల్, "నేను కథలు రాసుకుని అమ్ముకుంటానుగానీ నా భార్యాబిడ్డల్ని అమ్ముకోను," అంటా నవ్వేసెళ్లిపోయేడు.



జీవితానికి డబ్బొక్కటే కాదు ముఖ్యం ఇంకా చాలా కావాలి. అవన్నీ మీనాకుమారిలో పుష్కలంగా వుండటంతో ఆమెకి మరింత, మరింత బాగా దగ్గరయిపోయేడు. ఆమె గురించింక చెప్పనే చెప్పక్కర్లేదు.

ఆ ప్రేమ జంట పెళ్లిరోజు 1952 ఫిబ్రవరి 14.

1953లో తీసిన దాయిరా సినిమా బొంబాయిలో రెండు రోజులు మాత్రమే ఆడి మూలపడిపోయింది. తర్వాత సినిమాలు రాలేదు కమాల్ అమ్రోహికి. దాంతో మీనాకుమారి డేట్స్ చూసే మేనేజర్‌లాగయిపోయేడు. అంతా మీనాకుమారి మొగుడూ, మీనాకుమారి మేనేజరూ అనేవారు. ఇంత గొప్ప సినిమా డైరెక్టర్‌ని పట్టుకుని అంతా అలా అంటుంటే ఒక రకమైన కాంప్లెక్స్‌కి లోనయిపోడం మొదలెట్టాడా కమల్.

బిమల్‌రాయ్ తీసిన దేవదాసు సినిమాలో పార్వతి వేషం మీనాకుమారి చెయ్యాల్సిందే. కమల్ క్రియేట్ చేసిన పాలిటిక్స్ కారణంగా చెయ్యలేకపోయింది. సాహిబ్ బీవీ ఔర్ గులామ్‌కి కూడా ఈ కమల్ అమ్రోహి అడ్డుపడితే సరాసరి మీనాకుమారి దగ్గరకెళ్లి కథ చెప్పి కాల్షీట్లు తీసుకున్నాడు గురుదత్.

తనని కాదని ఇలాంటివన్నీ జరుగుతుంటే తట్టుకోలేకపోతున్న కమల్ అమ్రోహి ఆరుగంటల తర్వాత వర్క్ చెయ్యగూడదని, మేకప్ రూమ్‌లోకి ఎవర్నీ రానియ్యకూడదనీ ఆమె కారులో ఇంకొకళ్లు ఎక్కి వెళ్లకూడదంటా ఆర్డర్లేస్తున్నాడు.

మీనాకుమారి పెద్దగా చదువుకోలేదుగానీ, హిందీ, ఉర్దూ భాషల మీద మంచిపట్టు ఉంది. దాంతోనే మంచి కవిత్వం రాస్తా వస్తున్న మీనాకుమారికి గుల్జార్ అంటే ప్రత్యేకమైన అభిమానం. కవిత్వంలో సున్నితమైన అంశాల్ని విడమరిచి చెప్పి జీవితం మీద ఆశ పెంచిన గుల్జార్‌కి తను రాసుకుని జాగ్రత్త చేసుకున్న డైరీల్ని ఇచ్చేసింది.

అలాంటి గుల్జార్ మీనాకుమారి మేకప్‌రూమ్‌లోకి వస్తుంటే కమల్ ఏర్పాటుచేసిన బాకర్ ఆలీ అనే మనిషి మీనామీద చెయ్యి చేసుకున్నాడు. దాంతో కమల్ అమ్రోహి నించి శాశ్వతంగా దూరమైపోయింది మీనాకుమారి.

కమల్ అమ్రోహి 1956లో మొదలెట్టిన అతని డ్రీమ్ ప్రాజెక్ట్ పాకీజా మూలపడిపోయింది. కార్టర్ రోడ్‌లో కొన్న అపార్ట్‌మెంట్లోకెళ్లిపోయింది మీనాకుమారి. గతంలో నిద్రలేకుండా చేసిన ఫోన్ సంభాషణల కారణంగా నిద్రలేమి అనే వ్యాధి రావడంతో డాక్టర్ ప్రిస్క్రైబ్ చేసిన ఒక పెగ్ బ్రాందీ ఇప్పుడొక బాటిలవుతుంది. ఒకటేంటి ఒక్కో రోజైతే రెండూ రెండున్నర.

నీ సహకారం లేందే పాకిజా సినిమా పూర్తికాదు. నువ్వు కోరుకున్నట్టు విడాకులు ఇవ్వడానికి కూడా ఒప్పుకుంటున్నాను అని ఉత్తరం రాసేడు కమల్.

"సరే చేస్తాను," అని షూటింగ్ స్పాట్‌కి వచ్చిన మీనా తన అనారోగ్యం వల్ల చెయ్యలేకపోతుంటే మీనా కుమారి క్లోజప్స్ మాత్రం తీసుకుని లాంగ్ షాట్స్ పద్మా ఖన్నాతో చేయించేడు.




మొత్తానికి పాకిజా సినిమా ఫినిషవ్వడానికి 14 సంవత్సరాలు పట్టింది.

ఫిబ్రవరి 4 బొంబాయి మరాఠా మందిర్‌లో విడుదలైన పాకిజా కలెక్షన్లపరంగా ఏమాత్రం హోప్‌ఫుల్‌గా లేదు.

తీవ్ర అనారోగ్యంతో మలబార్ హిల్‌లోని సెంట్ ఎలిజబెత్ నర్సింగ్ హోమ్‌లో చేరిన మీనాకుమారి, 'నాకింకా బతకాలనుంది. ఇదే మాట నా సమాధి మీద రాయించండి,' అంటూ చంటిపిల్లలాగ ఏడుస్తానే చనిపోయింది.

మీనాకుమారి చనిపోయిందన్న వార్త తెల్సిన జనం చూడ్డానికి ఆ మరాఠామాల్ మీద తండోపతండాలుగా పడ్డంతో...

'చాలా డల్‌గా వుంది ఆనాకో రేపో తీసేద్దాం,' అనుకుంటున్న పాకీజా సినిమా సూపర్ డూపర్ హిట్టయిపోయింది.

అలా ఈ లోకంనించి శలవు తీసుకున్న ఆవిడ ఆత్మకథని అద్భుతంగా రాసేరు వినోద్ మెహతాగారు.





జ్ఞాపకాలు

✻ ఎ. జగన్నాథశర్మ

*మామిడికాయ మనదే! మన ఇండియాలోనే పుట్టి పెరిగింది. ఇక్కణ్ణుంచి తీసుకెళ్లే, బౌద్ధగురువులూ, జైన సన్యాసులూ మామిడిని ప్రపంచం అంతటా వ్యాప్తి చేశారు. బ్రిటీష్‌వాళ్లు తిష్టవేసి మరీ మామిడిని ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలకు లాక్కుపోయారు.*

# అగ్రహారం 'ఐకాన్' గుఱ్ఱప్పంతులు

ఆవకాయ సీజన్ వచ్చిందంటే... అందరికీ గుఱ్ఱప్పంతులు గుర్తుకొస్తాడు. గుర్తుకు రావడమే ఆలస్యం, అతన్ని తమ్ముడూ అనో, అన్నయ్యా అనో, బాబాయ్ అనో, మామయ్యా అనో ఏదో ఒక వరుసపెట్టి పిలుస్తో పరుగుదీస్తారంతా.

పంతులు అంతెత్తున ఉంటాడు. పొడుగాటి కాళ్లూ చేతులూ, పెద్ద పెద్ద జబ్బలూ, పెద్ద పెద్ద కళ్లూ... అచ్చం గుఱ్ఱంలా ఉంటాడు. అందుకే అతన్ని అంతా 'గుఱ్ఱప్పంతులు' అంటారు.

గుఱ్ఱప్పంతులు ఆవకాయ పెడితే రుచిలేకపోవడం, పాడవడం అన్న ప్రసక్తే ఉండదు. ఘుమఘుమలాడిపోతూ ఉంటుంది. ఘాటుగా ఉంటుంది. ఆంధ్రాలోనేకాదు, అమెరికా, ఆస్ట్రేలియాలో కూడా వాసననుబట్టి, 'ఇది గుఱ్ఱప్పంతులు పెట్టిన ఆవకాయ,' అని ఇట్టే గుర్తిస్తారంతా.

ఇంత కమ్మగా ఆవకాయపెట్టడం ఎక్కడ నేర్చుకున్నావయ్యా? ఎవరు నేర్పారు? అనడిగితే...మా అమ్మ నేర్పింది అంటాడు గుఱ్ఱప్పంతులు. ఆవకాయ గురించి, మామిడికాయ గురించి కథలెన్నో వినిపిస్తాడు.



మామిడికాయ మనదే! మన ఇండియాలోనే పుట్టి పెరిగింది. ఇక్కణ్ణుంచి తీసుకెళ్లే, బౌద్ధగురువులూ, జైన సన్యాసులూ మామిడిని ప్రపంచం అంతటా వ్యాప్తి చేశారు. అలెగ్జాండర్ భారతదేశానికి వచ్చినప్పుడు, అతనితోపాటు చరిత్రకారులూ కూడా వచ్చారిక్కడకి. వచ్చి వాళ్లేం చేశారనుకున్నారు? మామిడి చరిత్రనే రాశారు. ఆ చరిత్ర ఆధారంగానే పదహారు, పదిహేడో శతాబ్దాల్లో పోర్చుగీసువారు ఇక్కడేడ్చి, మామిడిని బ్రెజిల్, మెక్సికో, కరేబియన్ దీవులకు తీసుకెళ్లారు. పందొమ్మిదో శతాబ్దంలో జరిగింది అందరికీ తెలిసిందే! బ్రిటిష్‌వాళ్లు తిష్టవేసి మరీ మామిడిని ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలకు లాక్కుపోయారు.

వాళ్లు మామిడిని లాక్కుపోయారుగాని, మన ఆవకాయను లాక్కోలేకపోయారు.

ఆవకాయ తెలుగువారికే ప్రత్యేకం. అందుకే ఓ పెద్దాయన అన్నాడిలా.

*చారెరుగనివాడును, గో*
*దారిన తా నొక్కమారు తడవని వాడున్,*
*కూరిమిన ఆవకాయను*
*ఆరారగ తిననివాడు, ఆంధ్రుడు కాడోయ్!!*

అలాగే ఆవకాయ రుచి గురించి కూడా సెలవిచ్చాడిలా.

*ఇందువల దందు బాగని*
*సందేహము వలదు, రుచిహరం*
*బెందెందు కలపి చూసిన,*
*అందందే రుచిగనుండు, అద్భుతరీతిన్!*



ఆవకాయ గొప్పతనం గురించి గంటలగ్గంటలు చెప్పగలడు గుర్రప్పంతులు. ఆవకాయమీద పద్యాలేకాదు, పాటలు కూడా పాడేవాడతను. పిల్లలూ, పెద్దలని లేదు, అందరిచేతా బృందగానం చేయించేవాడు.

ఎవరింటయినా ఆవకాయ పెట్టాలంటే.... పొద్దున పొద్దునే వచ్చేసేవాడు గుర్రప్పంతులు. నుదుటన విబూది రేకలు దిద్దుకుని మరీ దిగబడేవాడు. ఉదయం ఆరోగంట కల్లా అతని అల్పాహారం అయిపోవాలి. విస్తరినిండా ఆయకుడుము ఉండాలి. కుడుమంతా నువ్వులనూనెతో తడిసిపోవాలి. నంజుకి ఓ గిన్నెనిండా పెసరపప్పు పచ్చడి పెడితే... అందులో విరిచిన కుడుముని ముంచుకుని అరారా తినేవాడు. తిన్న తర్వాత ఓ పెద్దగ్లాసుతో కాఫీ ఇవ్వాలి. ఇస్తే ఆ కాఫీని తాగేసి, పనిలో పడేవాడు.

మామిడికాయలు తానే కడుక్కునేవాడు. ముక్కలు తానే కొట్టుకునేవాడు. ఒకొక్క ఆవకాయకు ఒక్కో రకం సైజులో ముక్కలు కొట్టి, ఆయా జాడీల్లో వాటిని పదిలపరిచేవాడు. అప్పుడు ఆవ, ఉప్పు, కారం, నూనె వేసి మెదిపేవాడు.

కావాల్సినవారికి వెల్లుల్లి వేసి పెట్టేవాడు. సెనగలంటే... సెనగలు కూడా వేసేవాడు. ఈ వ్యవహారాన్నంతా మధ్యాహ్నం రెండూ రెండున్నరకు ముగించేసేవాడు. తర్వాత భోజనానికి కూర్చునేవాడు. ఆవకాయతో నాలుగుముద్దలు తినేవాడు. పెట్టిన ఆవకాయ రుచి చూసేవాడు. ముద్దపప్పుతో నాలుగు ముద్దలు తిని, పెరుగు అన్నంతో భోజనం ముగించేవాడు. కూరలూ, పులుసులూ వద్దనేవాడు. ఉంటేగింటే ఓ రెండు మామిడిపళ్లు పెట్టండి, సంతోషిస్తాననేవాడు గుర్రప్పంతులు. రసాలు పెడితే సంబరపడేవాడు. రసాలు జుర్రి, వాకిలిలో నీడపట్టున ఓ గంటసేపు నిద్రపోయేవాడు. లేచిన తర్వాత మళ్లీ ఓ పెద్దగ్లాసుతో కాఫీ ఇస్తే తాగి, తాను పెట్టిన ఆవకాయనే ఇంతింతలు ప్రసాదంలా తీసుకుని, వెళ్లిపోయేవాడు. రాత్రంతా నిద్రపట్టక ఆపసోపాలుపడేవాడు. చేతులు లాగేస్తున్నాయి, గుండె, ముక్కూ మండిపోతున్నదంటే... పంచదార కలిపి, నిమ్మకాయ పిండిన నీరు ఓ మర చెంబుడిస్తే తాగి, చల్లారేవాడు.

ఈ ఆవకాయలెందుకు? ఈ ఆపసోపాలెందుకు? అగ్రహారంలో నువ్వే ఆవకాయపెట్టాలా? నువ్వు పెట్టకపోతే వాళ్లు పెట్టుకోలేరా? అని అడిగితే... గుర్రప్పంతులు సమాధానం ఉండేదిలా.

పెట్టుకోలేరా? అంటే ఎందుకు పెట్టుకోలేరు? పెట్టుకుంటారు. కాని, నేను ఉన్నంతవరకూ అగ్రహారంలో ఆవకాయ నేనే పెట్టాలన్నది నాకొక సరదా. సరదాకాదు, ఓ చిన్నసాయం చేయడం. దేవుడు మనకు రెండు చేతులు ఎందుకిచ్చాడో తెలుసా? ఒకటి మనకోసం, మరొకటి మరొకరికోసం అనేది మా అమ్మ. చేతనయిన సాయం నువ్వు ఇతరులకు చేస్తే భగవంతుడు నీకు చెప్పలేనంత సాయం చేస్తాడనేది. ఈ రోజు నీకోసమో, నీకోసమో నేను చిన్న సాయంచేస్తే, రేపు అవసరమైతే ఈ విశ్వం అంతా నాకు చేస్తుంది. ఆ నమ్మకం నాకుందనేవాడు గుర్రప్పంతులు. గుండెనిండుగా నవ్వేవాడు.

గొప్పసాయం చేస్తున్నావు. నీ ఆవకాయతో అగ్రహారానికి లేనిపోని బీపీలూ, గ్యాస్ట్రిక్ ట్రబుల్సూ తెచ్చిపెడుతున్నావంటే...

దేనికైనా మంచిచెడులు రెండూ ఉంటాయి. చెడు గురించేకాదు, మంచి గురించి కూడా చెప్పుకోవాలి. నాకూ ఇంతోఅంతో ఆంగ్ల పరిజ్ఞానం ఉంది. ఆవకాయకి ఏం తక్కువ? మామిడికాయలో విటమిన్ ఎ, విటమిన్ సి ఉంటాయి. ఫైబర్ ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, జీర్ణక్రియకు కూడా బాగా సాయపడతాయి. తర్వాత ఆవాలు. ఆవాలంటే ఏంవనుకున్నావు? యాంటీ బాక్టీరియల్. అవి నీ జీర్ణసమస్యలను తగ్గిస్తాయి. ఇకపోతే మెంతులు. మెంతుల సంగతి చెప్పనవసరంలేదు. రక్తంలో చక్కెరస్థాయిలను నియంత్రిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గట్‌కి మేలుచేసే ఏకైక పచ్చడి ఆవకాయే! దీనిని కాదనుకుంటే... పుట్టగతులు ఉండవు అనేవాడు గుర్రప్పంతులు. కన్నెర్రజేసేవాడు. ఆవకాయ గురించి చెడుగా ఏమైనా అంటే...అమ్మను అన్నట్టుగా బాధపడేవాడు.



నీకు ఓ సంగతి తెలుసా? ఆవకాయమీద సంవత్సరానికి 500 నుంచి 700 కోట్ల రూపాయల వరకూ వ్యాపారం సాగుతోంది. కొన్ని వందల కుటుంబాలకు ఇదే జీవనాధారం. దీనిని తక్కువచేసి మాట్లాడితే నేను భరించలేననేవాడు. జీవితాన్ని రసవంతం చేసేవి మూడంటే మూడే ఉన్నాయి. అవి: ఒకటి స్నేహం, రెండు ప్రేమ, మూడు ఆవకాయ అనేవాడు గుర్రప్పంతులు. ఆవకాయ అన్నది ఉత్తపచ్చడి అనుకునేవు, కాదు, అది తెలుగువారి గుండెచప్పుడు అనేవాడు. గర్వంగా గుండెలు నిమురుకునేవాడు.

పది, పన్నెండేళ్ల వయసునుంచీ మేమంతా గుర్రప్పంతులల్ని గమనిస్తూనే ఉన్నాం. అప్పుడు పంతులికి పాతికేళ్లు. ఇప్పుడు డెబ్భయ్యేళ్లు. అయినా నడుం ఒంగలేదు. నడకలో తడబాటులేదు.

నడకా, నడుమూ ఒంగలేదు సరే! పట్టెడన్నం పెట్టే పెళ్లాంలేదు. పిల్లల్లేరు. పిల్లనివ్వలేదో, కావాలనే పెళ్లి చేసుకోలేదో!




ఇంతవరకూ అంటే నెట్టుకొచ్చావు పంతులూ! ఇకపై మాటో అంటే... గాఢంగా ప్రేమించేవారికి ముసలితనం రాదు. ముసలితనంతో చనిపోవచ్చేమోగాని, ఆ చావుకి ముసలితనం అంటదు అంటాడు గుర్రప్పంతులు. పదిమందిని ప్రేమించేవాడికి పట్టెడన్నం ఒక లెక్క కాదర్రా! పంచభక్ష్యపరమాన్నాలతో విస్తర్లు ఇంటి ముందు క్యూ కడతాయి చూడండి అన్నట్టుగా మాట్లాడేవాడు. గడిపేసాడలాగే!

ఓసారి వరద వచ్చింది. అగ్రహారాన్ని ముంచెత్తింది. ఎవరికివారు పరుగులుదీస్తూ ప్రాణాలు కాపాడుకోసాగారు. పంతులొక్కడే పరుగుదీయనిది. పరుగుదీయకుండా సాయం చేయసాగాడందరికీ. భుజాల మీద మోసుకొచ్చి, కొండలమీద కూర్చోబెట్టసాగాడు. పూజారిగారిభార్య ఇంట్లో ఉండిపోయిందంటే... పరుగు దీశాడక్కడికి. మునిగిపోతున్న ఆవకాయజాడీ కోసం నీటిలో కిందుమీదులవుతున్న పూజారిగారి భార్యను ఒడిసి పట్టాడు పంతులు. జాడీని కూడా పట్టుకున్నాడు. ఓ చేత్తో జాడీనీ, మరోచేత్తో ఆమెనూ పట్టుకుని కొండెక్కించాడు. ఆవకాయజాడీని ఆమెకు అందిస్తున్నప్పుడు, రాళ్లమీద పడగవిప్పి కూర్చున్న త్రాచుపాము, పంతుల్ని కసిదీరా కాటేసింది. వరదలోకి అతన్ని నెట్టేసింది.

వరదలో వెల్లకిలా పడ్డాడు పంతులు, బోర్లాపడ్డాడు. మళ్లీ వెల్లకిలా పడ్డాడు. బోర్లాపడ్డాడు మళ్లీ. అలా వెల్లకిలా బోర్లాపడుతూ... కొట్టుకుపోయాడు. ఆసరాగా ఏ చేయి దొరకలేదతనికి. విశ్వంలో ఏ ఒక్కరూ అతన్ని కాపాడడానికి రాలేదు. చనిపోయాడు ఆఖరికి. గుర్రప్పంతులు శవంకూడా దొరకలేదెవరికీ.

చెప్పొచ్చేదేమిటంటే... ఈనాటికీ అగ్రహారంలో ఆవకాయ పెడితే... గుర్రప్పంతుల్ని తలచుకోనివారు లేరు. ఆవకాయ పెట్టడం పూర్తయ్యాక, నాలుగైదుముక్కలు విస్తరిలో వేసి అతనికి నైవేద్యం పెడతారు. పొరపాటున మరచిపోతే ఇక ఆ ఆవకాయ సంగతి అంతే! అది బూజు పట్టేస్తుంది. లేదంటే... మురుగు వాసన కొడుతుంది.

అగ్రహారంలో గుర్రప్పంతులు ఉండిపోయాడలా.

www.techinsurанceinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

HEALTH INSURANCE FOR CORPORATIONS

VISITORS INSURANCE

BUSINESS INSURANCE

COMMERCIAL PROPERTY INSURANCE

# PROTECT THE THINGS THAT MATTER MOST!

**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

కథ



* అజహర్

# అదృశ్య సైనికులు

ఇంకా ఊరు నిద్రలేచినట్టు లేదు. పక్షుల కిలకిల రావాలు, దూరంగా గుడి నుంచి కీర్తనలు వినిపిస్తున్నాయి. కొందరు జవాన్లు రోజులానే ఉదయమే కవాతు చేస్తున్నారు. అక్కడక్కడా పాలవాళ్లు, ఉదయమే వాకింగ్‌కి వెళ్లే పెద్దవాళ్లు మాత్రమే రోడ్డు మీద తిరుగుతున్నారు.



ప్రమీలా మాత్రం ఇంటి గుమ్మం దగ్గరే నిల్చుని ఎవరికోసమో వీధిలోకి చూస్తుంది. మొఖంలో ఆందోళన, భయం కలగలిపిన భావం. ఆ సమయంలో ఆమెను చూసిన ఎవరికైనా ఎందుకో భయపడుతుందని అర్థమై పోతుంది.

అప్పుడే ఎక్కడినుంచో సైకిల్ బెల్లు మోగిన శబ్దం వినపడింది. అదుగో తాను ఎదురుచూసేది దానికోసమే. ఇంట్లోనుంచి పరిగెత్తుకెళ్లి రోజూ పేపరు వేసే ఆ పిల్లాడ్ని ఆపింది. వాళ్ల ఇంటికి వేసే పేపర్ తీసుకుని, ఆ పిల్లాడిని సైకిల్ బెల్లు కొట్టొదని, పేపర్ పేపర్ అని అరవద్దని మెల్లగా అన్ని ఇళ్లకు పేపరు వేసేసి వెళ్లిపొమ్మని చెప్పింది.

పేపర్ అబ్బాయికి ఏమీ అర్థమవ్వక ఆమెవైపే చూస్తూ, మెల్లిగా తాను వేయాల్సిన పేపర్లన్నీ వేసేసి ఆ వీధి నుంచి వెళ్లిపోయాడు. ఆ పిల్లాడు వెళ్లిపోయేదాకా చూసి మెల్లిగా ఇంట్లోకి వెళ్లిపోయింది.

ఇప్పుడు ఆ పేపర్‌ను ఎలాగైనా దాచాలి.

ఎలా?

ఎక్కడ దాచాలి?

ఇంట్లోవాళ్లకి అస్సలు కనిపించకూడదు.

వెంటనే ఆలోచించటం మొదలుపెట్టింది.

*

బ్యాచ్‌లోనే ఉత్తమ క్యాడెట్‌గా 'స్వోర్డ్ అఫ్ హానర్' అందుకుంటున్న కొడుకు అర్జున్‌ను చూస్తూ జానకమ్మ ఆనందంతో ఉప్పొంగి పక్కనేలేని భర్త గుర్తొచ్చి బాధ పడింది. కొడుకు అందుకుంటున్న ఈ ప్రశంసలు చూసే అదృష్టం తన భర్తకి లేకపోవటం దురదృష్టకరం. అర్జున్ 12 ఏళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయాడు. అప్పటి నుంచి తల్లే కొడుకుని చదివించింది. పూణేలోని ఎన్.డి.ఎ.లో డిగ్రీ పూర్తిచేసి, 18 నెలల పాటు డెహ్రాడూన్ లోని ఐ.ఎం.ఎ.లో ట్రైనింగ్ పూర్తి చేసాడు. లెఫ్టినెంట్ అర్జున్ భారతీయ సైన్యంలోకి అడుగుపెట్టబోతున్నాడు. చివరగా 'అంతిమ్ పగ్' పూర్తిచేసి తన దగ్గరకి వచ్చిన కొడుకును చూడగానే తన కళ్లు చెమర్చాయి. మొత్తానికి తాననుకున్నది కొడుకు నెరవేర్చాడని పొంగిపోయింది. అమ్మ కోరికను నెరవేర్చినందుకు అర్జున్ కూడా గర్వంగా అమ్మ ముందు నిలబడ్డాడు.

డెహ్రాడూన్‌లో ఈ కార్యక్రమం పూర్తవ్వగానే జానకమ్మ అర్జున్‌ను తీసుకుని దిల్లీ వచ్చి, అక్కడినుంచి ఆంధ్రాకి వెళ్లటానికి కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఎక్కింది. రావాల్సిన సమయానికంటే ఐదు నిమిషాలు ముందుగానే కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రెండో నెంబర్ ప్లాట్‌ఫాం మీదకు వచ్చింది. అంతమంది జనాల్లో అందరిని దాటుకుంటూ అర్జున్ వాళ్ల అమ్మను రైలు ఎక్కించి, వెంటతెచ్చిన సూట్‌కేసు, కొన్ని సంచులు అన్నిటిని సీటుకింద సర్ది అమ్మ పక్కన కూర్చుని మళ్లీ అడిగాడు.

"అసలు ఎందుకు ఇవాళే వెళ్లాలని అంతగా పట్టు బట్టావు. అయినా మనకు కర్ణాటకలో తెలిసినవాళ్లు, బంధువులు కూడా లేరు. మరెందుకు అక్కడికెళ్లాలని అంత తొందర పడుతున్నావు?"

ఇక కొడుకు దగ్గర విషయం దాచటం కష్టమని పించి అసలు విషయం చెప్పింది జానకమ్మ.

"నీ 'పాసింగ్ అవుట్ పెరేడ్' కార్యక్రమానికి వచ్చే ముందే బెజవాడలో తెలిసినవాళ్ల పెళ్లికని వెళ్లాను. అక్కడ నీకొక సంబంధం దొరికింది. అమ్మాయివాళ్లు రాయల సీమలో ఉంటారట. ఆ సంబంధం గురించే ఇప్పుడు అక్కడికి వెళ్తున్నాము.'

"అమ్మా! ఇప్పుడదంత ముఖ్యమైన విషయమా చెప్పు. అక్కడెక్కడో వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉండే



*అజహర్ స్వస్థలం నంద్యాల. ఈమధ్యే కథలు రాయడం మొదలుపెట్టారు. అదృశ్య సైనికులు రెండో కథ. 'కొత్తకథ 2024'లో ప్రచురితమయింది. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.*

అమ్మాయి మనకెందుకు చెప్పు, ఇక్కడున్న అమ్మాయిని చేసుకొంటే అందరికీ మంచిది కదా!'

"ఇక్కడుండే అమ్మాయి ఎందుకురా? చక్కగా మన తెలుగింటి పిల్లను చేస్కోక, తెలుగమ్మాయితే నాకూ నీకూ అందరికీ బాగుంటుంది."

రెండవ నెంబర్ ప్లాట్‌ఫాం నుంచి కర్ణాటక ఎక్స్‌ప్రెస్ మరికొన్ని నిమిషాల్లో బయలుదేరటానికి సిద్ధంగా ఉందని హిందీలో అనౌన్స్‌మెంట్ వినిపిస్తుంది.

"అసలు అడగటమే మర్చిపోయాను, ఎక్కడికి వెళుతున్నాం? నువ్వేమో బెంగళూరు వరకు టిక్కెట్టు తీసుకున్నావు ఇద్దరికీ."

"మీ నాన్నతోపాటు పనిచేసిన కృష్ణమూర్తిగారు ఆదోనిలో ఉంటున్నారు. ఆయనకు అన్ని వివరాలు ఉత్తరం రాసాను. వాళ్లింట్లోనే ఉంటున్నాము, అక్కడికెళ్లాక అమ్మాయి కుటుంబ వివరాలు తెలుసుకొని ఈ సంబంధం విషయంలో ముందుకెళ్లాలో లేదో నిర్ణయిస్తాను."

ఆదోనిలో కృష్ణమూర్తిగారిని కలిసేప్పటికే ఆ అమ్మాయి కుటుంబ వివరాలన్నీ విచారించి పెట్టారు. వివరాలన్నీ విన్నాక జానకమ్మకు ఆ కుటుంబం నచ్చటంతో పెళ్లిచూపులకని ఆ అమ్మాయి వాళ్ల ఊరికి బయల్దేరారు.

"అమ్మా, ఆ అమ్మాయివాళ్ల కుటుంబం గురించి పూర్తిగా తెలుసుకున్నావా?"

"అన్నీ తెలుసుకున్నాను. ఈ సంబంధం మనకు అన్ని విధాలుగా బాగుంటుంది."

"ఇంతకీ అమ్మాయి ఏం చదువుకుంది? ఇప్పుడేం చేస్తుంది?"

"అమ్మాయి పది పూర్తిచేసి మూడేళ్లు అవుతుంది. అంతటితో చదువు ఆగిపోయింది. ఇప్పుడు వాళ్ల నాన్నకు పొలంలో సాయంగా ఉంటుంది." ఆ మాట వింటూనే కాస్త అసహనంగా మరీ పది వరకే చదివిన అమ్మాయని ఆలోచిస్తున్న అర్జున్‌ని చూసి, "చదువుదేముందిరా, ఆ అమ్మాయికి చదవాలనుంటే మనం చదివిద్దాం. చదువు ముఖ్యంకాదు. గుణం కావాలి మనకు."

"నిజమేనమ్మా నువ్వు చెప్పేది, కానీ నేను ట్రాన్స్‌ఫర్లు అంటూ దేశమంతా తిరుగుతుంటే ఆ అమ్మాయికి బాషరాక అక్కడి పరిస్థితులకు అలవాటుపడుతుందో లేదో అని ఆలోచిస్తున్నా."



"అన్నీ అలవాటవుతాయి, నువ్వేమి కంగారుపడకు. అయినా నేనుంటానుగా తోడుగా."

నిజానికి అర్జున్‌కి ఈ సంబంధం చేసుకోవటం ఇష్టంలేదు, అమ్మ బలవంతం మీద సరేనన్నా, అమ్మాయిని చూసాక చివరగా నిర్ణయం తీసుకుందామని ఇంత దూరమైనా ఒప్పుకున్నాడు.

రాయలసీమలో టంగుటూరు చిన్న పల్లె. పూర్తిగా వ్యవసాయమే చేసుకునే జనం. ఆ పల్లెలో రామకృష్ణ చిన్న రైతు, భార్య సుశీల. ఇద్దరు కూతుళ్లు ప్రమీల, దీపిక. చిన్న కుటుంబం. పెద్ద కూతురు ప్రమీల పది ఫస్టుక్లాసులో పాసయినా ఇంటర్ చదవాలంటే నంద్యాలకు పంపటం ఇష్టంలేక, అంత స్థోమతలేక పదితోనే చదువు ఆపించేసాడు. ప్రమీలకు మాత్రం చదువుకోవాలనున్నా కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలిసిన అమ్మాయి కనుక తల్లితండ్రుల్ని ఇబ్బంది పెట్టకుండా తన జీవితంలో చదువురేఖ ఇంతవరకే అనుకుని తృప్తిపడి, ఇప్పుడు ఏదో పెళ్లి సంబంధం వచ్చిందంటే వచ్చేవాళ్లు ఎలా ఉంటారో అనుకుంటూ భయంగా పెళ్లిచూపులకు ఒప్పుకుంది.

కృష్ణమూర్తి తనకు తెలిసినవాళ్లతో రెండు రోజుల్లో పెళ్లిచూపులకు వస్తున్నామని టంగుటూరులోని రామకృష్ణకి ముందుగానే కబురు పంపించేసాడు. అనుకున్నట్టుగానే జానకమ్మ, అర్జున్, కృష్ణమూర్తి కుటుంబం అందరూ రామకృష్ణ ఇంటికి వచ్చేసారు. అప్పటికే మధ్యాహ్నం అయిపోయింది.

వచ్చినవాళ్లకి చెయ్యాల్సిన మర్యాదలు అన్నీ అయ్యాక, అమ్మాయిని తీసుకొచ్చారు. ప్రమీలను చూడగానే జానకమ్మకు నచ్చేసింది. కొడుక్కి నచ్చిందో లేదోనని అర్జున్ వైపు చూడగానే అతని ముఖంలో చిన్న చిరునవ్వు కనిపించి, ఈ సంబంధంలో తన నిర్ణయం సరైనదేనని సంతోషపడింది.

పెళ్లి తర్వాత చదువుకోవాలనే తన ఇష్టాన్ని అబ్బాయివాళ్లని అడుగుదామా వద్దా ఆలోచిస్తూ అడగాలంటే భయమేసి మౌనంగా ఉండిపోయింది ప్రమీల. అంతలోనే జానకమ్మ అమ్మాయి చదువుకోవాలంటే పెళ్లయ్యాక తమకేమి అభ్యంతరం లేదని చెప్పటంతో ప్రమీలకు హాయిగా అనిపించి అర్జున్‌వైపు చూసింది.

అర్జున్‌కి ప్రమీల చూడగానే నచ్చేసింది.

ప్రమీల, అర్జున్ ఇద్దరూ ఒకరినొకరు క్షణంపాటు చూసుకొని చిరునవ్వుతో పలకరించుకున్నారు.

వెంటనే పెళ్లి ముహూర్తాలు, తేదీల గురించి నిర్ణయించేసారు.

పెళ్లిచూపులు జరిగిన సరిగ్గా నెలరోజుల తరువాత అర్జున్ ప్రమీలల పెళ్లి జరిగింది.

*

చంబల్ నదీతీరాన వెలసిన అందమైన నగరం. మొఘలులు, మరాఠాలు, సింధియాలు ఇలా ఎన్నో రాజ్యాలను చూసినా, తట్టుకొని నిలబడ్డ నేల. సంగీతం, కళ, చారిత్రాత్మక కట్టడాలు, సాంస్కృతికంగా గొప్ప వారసత్వం కలిగిన నగరం. అదే గ్వాలియర్ నగరం.

నగరానికి తూర్పువైపు భారత సైనిక కంటోన్‌మెంట్ ఏరియా. సైన్యంలో పనిచేసే జవాన్లు, వారి కుటుంబాలతో ఎప్పుడూ సందడిగా ఉంటుంది. నగరంతో కలిసే ఉన్నా వాళ్లదంతా వేరే ప్రపంచం.

లెఫ్టినెంట్, ఆ పైన కెప్టెన్ ఇప్పుడు మేజర్ అర్జున్. పనిచేసే ప్రతిచోటా అందరి మన్ననలు అందుకున్న అర్జున్, యుద్ధకళలో (వార్ఫేర్ ట్యాక్టిక్స్) నైపుణ్యం కలిగి, దేశంలో అత్యవసర సమయాల్లో ఎటువంటి పరిస్థితుల్లోనైనా పోరాడగలిగే అత్యంత అరుదైన సైనికుల్లో ఒకడు. గుజరాత్, రాజస్థాన్‌లలో పోస్టింగ్స్ తరువాత ఇప్పుడు గ్వాలియర్ ట్రాన్స్‌ఫర్ వచ్చింది అర్జున్‌కు.

అర్జున్ గ్వాలియర్ వచ్చే సమయానికి తమ ఊరి పిల్లాడైన అటల్ బిహారీ వాజపేయి ఇప్పుడు దేశానికే ప్రధాని అయ్యాడని ఊరంతా సంబరాల్లో మునిగిపోయింది. కానీ వాళ్ల సంతోషం ఎక్కువ రోజులు నిలవలేదు. రెండు వారాల్లోనే వాజపేయి ప్రభుత్వం పడిపోయింది.

మేజర్ అర్జున్ భార్య ప్రమీల, అమ్మ జానకమ్మతో కలిసి అక్కడే ఆర్మీ కంటోన్‌మెంట్‌లో ఉంటున్నాడు. అర్జున్ ప్రమీలలకు ఏడేళ్ల కొడుకు, పేరు కార్తీక్.

గ్వాలియర్ వచ్చి అప్పటికే రెండేళ్లు గడిచి పోయాయి.

*

"ప్రొఫెసర్ ఏక్ డౌట్!' అనటంతో వెనక్కు తిరిగిన ప్రమీల ఆ డౌట్స్ క్లియర్ చేసి ఇంటికి బయలుదేరింది. ప్రమీల ఇప్పుడు డిగ్రీ కాలేజీలో హిస్టరీ ప్రొఫెసర్. ఆర్మీ క్వార్టర్స్‌కి బస్ ఎక్కిన ప్రమీల, కిటికీ పక్కగా కూర్చుని గ్వాలియర్ నగర అందాలను చూస్తోంది. ఊరంతా దీపావళి పండుగ వాతావరణం. రోడ్డు పక్కన అంగళ్లు, మిఠాయి దుకాణాలు, ఫుట్‌పాత్ మీద సంచుల్లో పండగ సామగ్రి అమ్మే జనాలతో గ్వాలియర్ అంతా సందడిగా ఉంది.

ఏవో ఆలోచనల్లో మునిగిపోయింది. ఎక్కడో రాయలసీమలో పదవ తరగతితో చదువు ఆపేసిన అమ్మాయిని ఇప్పుడు ప్రొఫెసర్‌గా పనిచేస్తానని ఊహించనేలేదు. ఇంటర్, డిగ్రీ, ఇప్పుడు పి.జి. కూడా పూర్తి చెయ్యగలిగానంటే దీనంతటికీ తన భర్త అర్జున్, అత్తయ్య జానకమ్మ- ఇద్దరే కారణం. వాళ్లు లేకుంటే తాను జీవితంలో ఇంత ఎత్తుకు ఎదిగేదానినే కానని, తనకు దొరికిన అదృష్టానికి పొంగిపోతూ, త్వరలో తనకు రాబోయే ప్రమోషన్ గురించి ఇంట్లో చెప్పాలని అనుకుంటుండగానే బస్‌స్టాప్ రావటంతో దిగేసి ఆర్మీ క్వార్టర్స్ లోకి వెళ్లింది.

క్వార్టర్స్‌లోని కృష్ణాలయంను బాగా అలంకరించారు. ఆవేళ సాయంత్రం జరగబోయే వేడుకలతో దీపావళి మొదలు. ఇంకో రెండు రోజుల్లో దీపావళిని గొప్పగా జరుపుకోవటానికి అందరూ ఉత్సాహంగా ఉన్నారు. ఆ సాయంత్రం పూజతో దీపావళి వేడుకలు మొదలయ్యాయి.

కాని అనుకోని ఒక సంఘటన ఆర్మీ క్వార్టర్స్ మొత్తాన్ని కుదిపేసింది. అర్జున్ స్నేహితుడు మేజర్ విజయ్ సిన్హా పాకిస్థాన్ శత్రుమూకలు జరిపిన దాడుల్లో మరణించాడన్న వార్త అందింది. రెండు మూడు నెలలుగా కాశ్మీర్‌లో అనిశ్చితి నెలకొనడంతో, పరిస్థితిని అదుపు చెయ్యటానికి మేజర్ విజయ్ సిన్హాతోపాటు ఇంకో ముగ్గురిని ఇక్కడినుంచి స్పెషల్ ఆర్డర్స్‌పై అక్కడికి పిలిపించారు. ఇప్పుడు విజయ్ శవమై తిరిగొచ్చాడు.

వార్త విన్నవెంటనే మేజర్ విజయ్ భార్యను అదుపు చెయ్యటం ఎవరివల్లా అవ్వలేదు. తన ఇద్దరు పిల్లల్ని పట్టుకుని రాత్రంతా ఏడుస్తూనే ఉంది. ప్రమీల పక్కనే ఉన్నా ఎలా ఓదార్చాలో తెలియక ఏంచేస్తే ఆమె బాధని తగ్గించొచ్చో అర్థంకాక నిశ్శబ్దంగా చూస్తూ ఉండిపోయింది. మరుసటి రోజు సాయంత్రానికి మేజర్ విజయ్ సిన్హాను గ్వాలియర్ తీసుకొచ్చారు. జరగాల్సిన కార్యక్రమాలు అన్నీ జరిగిపోయాయి. రెండు రోజుల్లోనే క్వార్టర్స్‌లోని అందరూ ఎవరి జీవితాల్లో వారు యథావిధిగా కొనసాగుతున్నారు, ఒక్క ప్రమీల తప్ప.

మేజర్ విజయ్ చనిపోయిన పది రోజులకు అతని భార్య క్వార్టర్స్ నుంచి పిల్లలని తీసుకుని తన అమ్మవాళ్ల ఇంటికి వెళ్లిపోవటం చూసిన ప్రమీల, తనకు కూడా ఇలానే జరగొచ్చేమోనని, అలా జరిగితే తన పరిస్థితి ఏంటని తనలో తాను బాధపడటం గమనించిన అర్జున్ ధైర్యం చెప్తూ 'సైన్యంలో చేరిన ప్రతి ఒక్క సైనికుడి కుటుంబం అన్నిటికీ సిద్ధంగా ఉండాలి. దేశం కోసం పోరాడటంలో వీరత్వం ఉంది. మీరిక్కడ ధైర్యంగా ఉంటేనే కదా మాకు ఎప్పుడైనా ఎక్కడికైనా వెళ్లటానికి ధైర్యంగా ఉండేది. అందరికీ మేజర్ విజయ్‌లానే జరగాలని లేదు కదా. కానీ నువ్వు అన్నిటికి సిద్ధంగా ఉండాలి."

ప్రమీలను ఈ ఆందోళన నుంచి బయటకు తీసుకు రావాలని, ఆరోజు ఇంట్లోని అందరిని గ్వాలియర్ కోటకి తీసుకెళ్లాడు అర్జున్. కొడుకు అడిగే వింత ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, ఆ కోట గొప్పతనాన్ని చెప్తూ, ఆ కోట ఎటువంటి దాడుల్ని ఎదుర్కొని తట్టుకుందో ఆ విషయాలన్నీ అందరికి వివరిస్తూ ఆ రోజంతా కోటను చూడటంతోనే గడిపేసారు. కుటుంబమంతా ఇలా కలిసి వెళ్లటం చాలా అరుదు, అర్జున్‌కి ఎప్పుడూ ఏదో ఒక పని ఉండటం లేదా ప్రమీలకు కుదరకపోవడం జరిగేది. కానీ ఇవాళ అందరూ కలిసి వెళ్లటంతో ప్రమీల కాస్త కుదుటపడింది.

అన్నీ అనుకున్నట్టే జరిగితే అది సైనికుడి జీవితం ఎందుకవుతుంది!

ఆరోజు రాత్రి, "మేజర్ సాబ్, ఆప్ తురంత్ మెయిన్ ఆఫీస్ ఆనా చాహియే. కల్నల్ సాబ్ ఆప్‌కే లియే ఇంతజార్ కర్ రహా హయ్," అంటూ ఒక జూనియర్ ఆఫీసర్ కంగారుపడుతూ చెప్పి వెళ్లిపోయాడు. అర్జున్ యూనిఫామ్ వేసుకొని అతని వెనకాలే మెయిన్ ఆఫీసుకి వెళ్లి ఒక అరగంటలో తిరిగొచ్చాడు.

ఇంత రాత్రివేళ పిలిచారంటే ఏదో అత్యవసర విషయమే అయ్యుంటుందని జానకమ్మ, ప్రమీల అనుకుంటుండగానే అర్జున్ రావటం చూసి ఎందుకు పిలిచారో అడిగారు. తనని వెంటనే కాశ్మీర్ బయలు దేరమని ఆర్డర్స్ వచ్చాయని, ఇప్పుడే వెళ్లాలని, రేపు రాత్రిలోపు శ్రీనగర్‌లో రిపోర్ట్ చెయ్యమన్నారని చెప్పి, అర్జున్ ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకోసాగాడు.

పావుగంటలో కావాల్సిన సామాన్లు అన్నీ తీసుకుని, పడుకున్న కొడుకుని దూరం నుంచే చూసి, అమ్మ జానకమ్మకి, భార్య ప్రమీలకు ఇద్దరికీ ధైర్యం చెప్పి, త్వరలోనే తిరిగొస్తానని చెప్పేసి, తనకోసమే ఇంటి ముందు ఆగున్న జీపులో వెళ్లిపోయాడు అర్జున్.

పెళ్లయిన తర్వాత ఎప్పుడూ ఇలా వేరేచోటికి పంపలేదు అర్జున్‌ని. కాశ్మీర్ అనేసరికి ప్రమీలకు కాస్త భయమేసినా వెళ్లేప్పుడు అర్జున్ చెప్పిన మాటలు విన్నాక ధైర్యంగానే ఉంది. అత్తయ్య కూడా తనకు తోడుండటంతో అంతగా భయపడాల్సింది లేదనుకుంది.

*

అర్జున్ కాశ్మీర్ వెళ్లి అప్పటికే రెండు నెలలు కావస్తుంది. రోజూ ఉత్తరాల్లో మాట్లాడుకోవటమే. పది రోజులకోసారి ఫోన్‌లో మాట్లాడటం. ఉత్తరాల్లోనే అన్నీ పంచుకునేవాళ్లు. బాధ, కోపం, ప్రేమ అన్నీ ఒకరి రాతల్లో ఒకరు చూసుకునేవాళ్లు. ఏ ఒక్కరోజు ఉత్తరం రావటం ఆలస్యమైనా కంగారుగా ఉండేది ప్రమీలకు. రోజూ అర్జున్ నుంచి ఉత్తరాలు వస్తున్నాయి కాబట్టి అక్కడ కాశ్మీర్‌లో ఏ ప్రమాదం లేదని ఇంట్లో అందరూ ధైర్యంగా ఉండేవాళ్లు.



అర్జున్ ఉన్నప్పుడు అన్నింట్లో సాయంగా ఉండే వాడు. ఇప్పుడు తన ఉద్యోగం, ఇంట్లో పనులు, అత్తయ్య ఆరోగ్యం, కొడుకు అల్లరి అన్నిటిని తానొక్కటే చూసు కోవాలి. మొదట్లో కాస్త కష్టమనిపించినా మెల్లగా అన్నిటిని తానే చెయ్యటం అలవాటు చేసుకుంది.

ఉదయం పది గంటలకు ఉత్తరం వస్తే సాయంత్రం కాలేజీ నుంచి ప్రమీల రాగానే చదివేది. ఉత్తరంలో అందరి గురించి అర్జున్ ఏమేం అడిగాడో చెప్తూ, వాళ్లు అర్జున్‌ని ఏం అడిగాలనుకుంటున్నారో చెప్తే ఉత్తరం రాసి మరుసటిరోజు కాలేజీకి వెళ్తూ పోస్ట్ చేసేది ప్రమీల.

ఎప్పుడైనా డీలాపడినా జానకమ్మే ప్రమీలకు ధైర్యం చెప్తూ, "త్వరలోనే అర్జున్ వచ్చేస్తాడు. మరేం భయంలేదు, మనం ధైర్యంగా ఉంటేనే కార్తిక్ కూడా ఉత్సాహంగా ఉంటాడు. ఇప్పటికే వాడు నాన్న ఎక్కడని రోజూ అడుగు తున్నాడు, నువ్విలా బాధపడటం చూస్తే వాడిని ఆపలేం. నెల రోజుల్లో అర్జున్ వచ్చేస్తాడని నిన్నొచ్చిన ఉత్తరంలో రాసాడని చెప్పావుగా. నెల రోజులేగా ఇట్టే ఐపోతాయి."

కోడలికి ఎంత ధైర్యం చెప్పినా లోపల తనకు కూడా భయంగానే ఉంది జానకమ్మకి. కాశ్మీర్ వెళ్లిన జవాన్ల గురించి వింటూనే ఉంది. అప్పుడప్పుడు వాళ్ల క్వార్టర్స్ లోనే కాశ్మీర్ వెళ్లొచ్చిన కొందరి అనుభవాలు విన్నప్పుడు భయంగా ఉండేది. అక్కడ ఎంతటి ఇబ్బందులుంటాయో ఎటువంటి పరిస్థితుల్లో భారతీయ సైన్యం పనిచెయ్యాలల్సి వస్తుందో వాళ్ల ద్వారా తెలుసుకున్నప్పుడు తన కొడుకు కూడా అటువంటి ఇబ్బందుల్లో ఉన్నాడేమోనన్న ఆలోచన తనకు నిద్రపట్టనిచ్చేది కాదు.

కాశ్మీర్ నుంచి రోజులానే రావాల్సిన ఉత్తరం ఆ రోజు ఇంకా రాలేదు. కాలేజీ నుంచి వస్తూనే ఉత్తరం కోసం అత్తయ్యవైపు చూసిన ప్రమీల, మొహంలో ఏ చిరునవ్వు లేకపోవటంతో భయమేసింది. ఈ ఒక్క రోజూ ఉత్తరం రాకపోతే ఏమవ్వదని ఎక్కడైనా ఆగిపోయుం డొచ్చు లేదా అర్జున్ కూడా ఈ ఒక్కసారికి రాసుండక పోవచ్చని జానకమ్మ ధైర్యం చెప్పినా ప్రమీలకు ఏదో కలతగా అనిపించింది.

ఆ ఒక్కరోజూ కాస్త అయిదు రోజులయ్యాయి. అర్జున్ నుంచి ఒక్క ఉత్తరం రాలేదు. ఇంట్లో అందరూ కంగారుగా ఏదో జరగబోతుందని ఆందోళనగా ఉన్నారు. ధైర్యం చేసి ప్రమీల క్వార్టర్స్‌లోని మెయిన్ ఆఫీస్‌కి వెళ్లి కనుక్కుంది, వాళ్లకీ తెలియదనే సమాధానం. ఒకవేళ తెలిసినా దేశరక్షణ దృష్ట్యా మనకు చెప్పరేమోనని ప్రమీల అనుమానం. ఏంచెయ్యాలో, ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి.

అర్జున్ నుంచి ఉత్తరమొచ్చి అప్పటికి ఏడు రోజులు. క్వార్టర్స్‌లో అందరూ ధైర్యం చెప్పినా జానకమ్మ, ప్రమీల కంగారుగానే ఉన్నారు. కార్తీక్ రోజూ నాన్న గురించే అడుగుతున్నాడు. తనకేమైనా తెలిస్తే కదా కొడుక్కి చెప్పటానికి. కనీసం ఫోన్ చేసైనా కొన్నిరోజులు ఉత్తరాలు రాయటం కుదరకపోవచ్చని అర్జున్ చెప్పనందుకు అతని మీద కోపమొచ్చింది. అదిగో అప్పుడే ఇంటికి ఒక ఉత్తర మొచ్చింది, అది అర్జున్ నుంచే. వెంటనే అందులో ఏమైనా భయపడాల్సిన విషయం ఉందేమోనని ప్రమీల చదివింది. వారంరోజులపాటు రాయలేని స్థితిలో ఉన్నాను కాబట్టే ఉత్తరాలు మీకు అందలేదని, త్వరలోనే ఇంటి కొచ్చేస్తున్నట్టు రాసాడు అర్జున్. చదివిన వెంటనే ఇన్ని రోజుల తన భయం, బాధ అన్నీ మర్చిపోయి కొడుకుతో నాన్న త్వరలోనే వస్తున్నాడని ఆనందంగా చెప్పింది.

మే నెల మొదలు. ఆ సంవత్సరం ఎండ కాస్త ఎక్కువగానే ఉంది. పన్నెండవ తారీఖున అంటే ఇంకో నాలుగు రోజుల్లో గ్వాలియర్ వస్తున్నట్టు అర్జున్ ఉత్తరం అందింది. మూడు నెలల తరువాత కుటుంబం మొత్తం కలవబోతుంది.

ఆ కుటుంబానికి అంత త్వరగా ఆనందక్షణాలు దక్కుతాయా!!!

కార్గిల్ ప్రాంతంలో పాకిస్థాన్ శత్రుమూకలు సరిహద్దు రేఖను (ఎల్.ఓ.సి) దాటి భారతదేశంలోకి చొరబడి, మన భూభాగం లోపలకు వచ్చేశారని, వాళ్లని వెనక్కు తరిమేందుకు యుద్ధకళలో నైపుణ్యం కలిగిన అర్జున్ అక్కడే ఉండాల్సిందిగా ఆర్డర్స్ వచ్చాయి.

ఈ విషయాలేమీ తెలియని అర్జున్ కుటుంబం అతని రాకకోసం ఉదయమే గుమ్మం దగ్గరే నిల్చుని ఎదురుచూస్తున్నారు.

రోజూ ఉదయమే పేపర్ చదివే అలవాటున్న జానకమ్మ ఆ రోజు పేపర్‌లోని ఫ్రంట్ పేజీ హెడ్ లైన్ చూసి భయపడింది. కాశ్మీర్‌లోని కార్గిల్ ప్రాంతంలో భారత సైన్యానికీ పాకిస్థాన్ శత్రువులకీ మధ్య భీకరమైన పోరు జరుగుతోందని, కార్గిల్ ప్రాంతంలోకి వెళ్లే అన్ని దారుల్ని శత్రుసైన్యం దాడిచేసి మూసేసాయని, కార్గిల్ ప్రాంతంతో మనకు సంబంధం దాదాపుగా తెగిపోయి నట్టేనని రాసారు. కోడలికి పేపర్‌లోని విషయం చెప్పి అసలేం జరుగుతుందో తెలుసుకోవాలని రేడియోలో ఢిల్లీ స్టేషన్‌కి ట్యూన్ చేసారు. అందులోనూ అదే చెప్తున్నారు, కార్గిల్‌తో మనకు సంబంధం తెగిపోయినట్టేనని మన సైన్యం అక్కడ ఒంటరిగా పోరాడుతోందని, దేశ ప్రజ లందరూ సైన్యం సురక్షితంగా ఉండాలని కోరుకోవాలని రేడియో అనౌన్స్‌మెంట్ వినిపించింది.

*

కార్గిల్ యుద్ధం మొదలయ్యి అప్పటికే పది రోజులు. ఎవ్వరికీ కచ్చితమైన సమాచారం తెలియదు. ఒక్కొక్కరు ఒక్కోలా చెప్తున్నారు. ఆర్మీ క్వార్టర్స్‌లోని సైనిక కుటుంబాలన్నీ ఎప్పుడు ఏ ఇంట్లో ఏడుపులు వినిపిస్తా యోనన్న భయంతో ఉన్నారు. క్వార్టర్స్‌లోని మహిళలు ప్రతిరోజూ సాయంత్రం గుడి దగ్గర కలుసుకుని కాశ్మీర్ వెళ్లిన తమ భర్తలు క్షేమంగా ఉండాలని పూజలు చేస్తూ ఒకరికొకరు ధైర్యం చెప్పుకుంటూ గడుపుతున్నారు. తమ కంటోన్‌మెంట్ నుంచి అర్జున్‌తోపాటు ఇంకో ముగ్గురు కాశ్మీర్ వెళ్లారు. కెప్టెన్ సురేష్ అందులో ఒకడు. ఆయన భార్యకు కూడా ఎటువంటి సమాచారం లేదు.

మెయిన్ ఆఫీస్ నుంచి ఎటువంటి సమాచారం రాలేదు. ఒకరిద్దరి ఆఫీసర్ల భార్యలకు ఆర్మీలోనే పెద్దస్థాయి వ్యక్తుల పరిచయం ఉండటం వల్ల, వారి నుంచి కొంత సమాచారం అందింది.

కార్గిల్‌కు వెళ్లే రోడ్డు మార్గాన్ని మనవాళ్లు తిరిగి చేజిక్కించుకున్నారని, ఇప్పుడిక మనకేం భయం లేదని త్వరలోనే మంచి వార్త అందుతుందని తెలిసింది.

ఇంట్లో అందరూ భయంగానే ఉన్నారు, ఎప్పుడు ఏ వార్త వినాల్సొస్తుందోనని. లోపల భయంగా ఉన్నా కోడలికి, మనవడికి ధైర్యం చెప్తూ వాళ్లని ఏదో ఒక పనిలో మునిగేట్టు చేస్తుంది జానకమ్మ. ఎవ్వరూ సరిగ్గా తినటం లేదు. తిన్నా సహించటం లేదు. కార్తిక్‌కి పరిస్థితి అర్థమయ్యింది. నాన్న ఎక్కడో ఉండిపోయాడని, ఎక్కడు న్నాడో అమ్మకు, నాన్నమ్మకు తెలియదని, అందుకే ఇంట్లో అందరూ అదోలా ఉంటున్నారని, వాళ్లని నాన్న గురించి ఇంకా అడిగి విసిగించటం వద్దనుకున్నాడు.

ఇరవై రోజుల తరువాత మెయిన్ ఆఫీసుకి మెసేజ్ అందింది, తమ కంటోన్మెంట్ నుంచి వెళ్లిన కెప్టెన్ సురేష్ మరణించాడని.

ప్రమీలకు భయం ఎక్కువైంది. ఎన్నో ప్రశ్నలు, దొరకని సమాధానాలు. అర్జున్‌తో వెళ్లిన వాళ్లలో కెప్టెన్ సురేష్ ఒకడు. కాశ్మీర్ వెళ్లాక ఇద్దరూ ఒకేచోట ఉండేవాళ్లా లేక వేరువేరు చోట్లా? అసలు కాశ్మీర్‌లో అర్జున్ కార్గిల్ ప్రాంతానికే వెళ్లాడా?

సురేష్ గురించి తెలిస్తే అర్జున్ గురించి ఎందుకు తెలియదు ?

వీళ్లకు తెలిసినా చెప్పటం లేదా ?

లేదు, తెలిస్తే చెప్పేవాళ్లు. కాని చెప్పటం లేదంటే అర్జున్ బ్రతికున్నట్టే.

లేకపోతే నిజం దాచిపెడుతున్నారా?

ఏదో ఒకటి చెప్తే బాగుంటుంది. రోజూ ఈ బాధ భరించలేకున్నా. నిజం కావాలి. నిజం మాత్రమే కావాలి. అందరి ఓదార్పు మాటలు వద్దు. ఇలా తీవ్రమైన ఆలోచనలతో ప్రమీల సతమతమయ్యేది.

అప్పటికి కార్గిల్ యుద్ధం మొదలయ్యి సరిగ్గా నెల రోజులు. భారత సైన్యం కార్గిల్ ప్రాంతంలోని ఒక్కో స్థావరాన్ని చేజిక్కించుకుంటున్నారు. మెల్లిగా యుద్ధంలో మనదే పైచేయి అవుతుంది. రోజూ రేడియోలో చెప్పే

వార్తలు వినటం, ఉదయం పేపర్ చూడటం తప్ప వాళ్లకు ఎటువంటి సమాచారం లేదు.

దేశమంతా ఒకటే ఆందోళన. యుద్ధం ఎలా ముగుస్తుందో ఆ ప్రభావం మన మీద ఎలా ఉంటుందో, కేవలం కాశ్మీర్ వరకే యుద్ధమా లేక వేరే ప్రదేశాలల్లో కూడా జరుగుతుందా? జనాల్లో అనేక సందేహాలు వ్యక్త మవుతున్నాయి. నాయకులు రోజూ జనాలకి ధైర్యం చెప్తున్నా రోజుకొక కొత్త పుకారు పుట్టుకొస్తుంది.

నెలకు పైనే అయ్యింది అర్జున్ నుంచి ఉత్తరం వచ్చి. కార్తిక్ స్కూల్ మొదలయ్యింది. కార్తిక్‌ను స్కూల్లో వదిలి తాను కాలేజీ వెళ్లటం, మళ్లీ సాయంత్రం స్కూలు నుంచి తీసుకురావటం. రోజులిలా అయిపోతున్నాయి. ప్రమీలకు ఏదో మొండి ధైర్యం అర్జున్‌కి ఏమైయ్యుండదని ఎక్కడొకచోట బ్రతికే ఉంటాడని. అర్జున్ కోసం బాధ పడుతూ కూర్చుంటే ఇంట్లో వాళ్లని ఎవరు చూసుకుంటా రని నిర్ణయించుకుని ధైర్యం తెచ్చుకుంది.

ఇంటికి కావలసిన సరుకులు తెచ్చుకోవడం, కార్తిక్ స్కూల్ విషయాలు, అత్తయ్య జానకమ్మని అప్పుడపుడు హాస్పిటల్లో చెకప్ చేయించటం వరకు అన్నీ ఒక్కత్తే చేసుకుంటుంది ప్రమీల. జానకమ్మకి కూడా కోడలిని చూసి ఆశ్చర్యమేసింది. మొదట్లో అంత భయపడిన అమ్మాయి ఇప్పుడు అన్నీ తానే చేస్తుండటం చూసి కోడ లంటే ముచ్చటేసింది.

క్వార్టర్స్ అందరూ ఓదార్పు చూపులతో చూడటం మొదలుపెట్టారు. ధైర్యం చెప్పేవాళ్ల కన్నా జాలిగా చూసే వాళ్లే ఎక్కువయ్యారు. ప్రమీలకు ఇది నచ్చటంలేదు. అందరూ అర్జున్ చనిపోయాడనుకోవటం తనకు కోపం తెప్పిస్తుంది. తాను మాత్రం ధైర్యం కోల్పోలేదు. తన పనులు తాను చేసుకుంటూ ఇంట్లో అందరిని చూసు కొంటూ, వాళ్లకి ధైర్యం చెప్తూ, అర్జున్ నుంచి చిన్న సందేశమైన రాకపోతుందానన్న కోరికతో ఎదురుచూస్తుంది.

యుద్ధం మొదలయ్యి రెండు నెలల తరువాత ప్రధాని వాజపేయి దేశప్రజలను ఉద్దేశిస్తూ కార్గిల్లో మనం విజయం సాధించామని, శత్రుమూకలు వెనక్కు వెళు న్నాయని ప్రసంగించటం రేడియోలో జానకమ్మ ప్రమీలా ఇద్దరూ విన్నారు. దేశం విజయం సాధించటం ఆనందం కలిగించే విషయమేనైనా అర్జున్ జాడ ఇంకా తెలియలేదు. అర్జున్తో పాటు వెళ్లిన ఇంకో ఇద్దరు కెప్టెన్ స్థాయి ఆఫీసర్స్ గ్వాలియర్ వచ్చేసారు. వాళ్లకు కూడా అర్జున్ ఏమయ్యాడో తెలియదని, కాశ్మీర్ వెళ్లాక వాళ్లని వేరేవేరే యూనిట్స్కి పంపించారని, అర్జున్ వేరే యూనిట్తో కలిసుండొచ్చని చెప్పారు.

వయసురీత్యా జానకమ్మకి రక్తపోటు ఎక్కువైందని ఆ రోజు చేసిన చెకప్లో తెలిసింది. ఆరోగ్యం విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలని, ఇదే పరిస్థితి కొనసాగితే ఆమె ప్రాణాలకే ప్రమాదమని ప్రమీలతో డాక్టర్ చెప్పినా వినలేని పరిస్థితి వాళ్లది. రెండు రోజుల తర్వాత మళ్లీ ఒకసారి ఆసుపత్రికి రావలిసుంటుందని డాక్టర్ చెప్పాడు. కొడుకు ఆచూకీ కోసం తల్లి పడుతున్న బాధ ఇలా రక్తపోటు రూపంలో భయటపడిందని ప్రమీలకు అర్థమయ్యింది. ఏమీ చెయ్యలేని పరిస్థితి. రిపోర్ట్స్ అన్నీ నార్మల్గానే ఉన్నాయని అబద్ధం చెప్పి అత్తయ్యను ఇంటికి తీసుకొచ్చింది.

అర్జున్‌తోపాటు పనిచేసే కొందరు ఆఫీసర్స్ అప్పుడప్పుడు వచ్చి పలకరిస్తుండేవాళ్లు. ఆరోజు కూడా అలానే ఒక ఆఫీసర్ వచ్చి కాసేపు మాట్లాడి ఏదో చెప్పాలని ఆగిపోతూ ఇబ్బందిపడుతూ తనలోతాను ఏదో ఆలోచిస్తుండటం గమనించిన ప్రమీలా ఏమైందని అడిగితే తనని వెంటనే మెయిన్ ఆఫీసుకి రమ్మన్నట్టు కల్నల్‌గారు కబురుచేసారని చెప్పాడు. ఎప్పుడూ నేను వెళ్లటమే కానీ నన్ను రమ్మని ఒక్కసారి కూడా అడగలేదు. అంటే ఏదో జరిగింది. అర్జున్‌కి జరగరానిది ఏమైనా అయ్యిందా అని అడిగింది. తనకు వివరాలేమీ తెలియ వని కేవలం మీకు ఈ విషయం చెప్పి తీసుకురమ్మన్నారని చెప్పాడు.

ప్రమీల భయపడినట్టుగానే జరిగింది.

ఆరోజు సాయంత్రం గ్వాలియర్ కంటోన్‌మెంట్ మెయిన్ ఆఫీస్‌కి మెసేజ్ అందింది, మేజర్ అర్జున్ కార్గిల్‌లో జరిగిన దాడుల్లో మరణించాడని.

*

గుడిదాకా వెళ్లొస్తానని అత్తయ్యకు అబద్ధం చెప్పి, కొడుకుని నిద్రపుచ్చి ఆఫీసర్ వెళ్లిన కొద్దిసేపటికి మెయిన్ ఆఫీసుకి పరుగున వెళ్లింది ప్రమీల. తనకోసమే ఎదురు చూస్తున్నట్టు అక్కడ అందరిని చూస్తుంటే అర్థమవుతుంది.

ఏదో జరిగింది, తాననుకున్నది మాత్రం అవ్వ కూడదని లోపల దేవుడ్ని ప్రార్థిస్తూనే ఉంది.

కల్నల్ విషయం చెప్పాడు. విన్న వెంటనే అక్కడిక్కడే కుప్పకూలింది.

కళ్లు తెరిచేసరికి చుట్టూ ఆఫీసర్స్, కల్నల్ ఉన్నారు. తాను విన్నదే నిజమేనా అని మళ్లీ మళ్లీ అడిగింది. వాళ్ల నుంచి మళ్లీ అదే సమాధానం, అర్జున్ చనిపోయాడని. అప్పుడు ప్రమీల ఏడవటం చూసిన ఆఫీసర్స్ ఎవ్వరికీ ఆమెని ఓదార్చటం చేతకాలేదు. ఉన్నట్టుండి ఏడవటం ఆపేసి ఇంటికి వెళ్తున్నానని చెప్పి అక్కడున్న ఆఫీసర్స్ అందరికీ ఈ విషయం ఇంట్లో ఉన్న తన అత్తయ్యకు తెలియకుండా చూడమని వేడుకుంది. కాని ప్రెస్ వాళ్లకి విషయం తెలిసిపోయిందని రేపు ఉదయం వచ్చే పేపర్లో అర్జున్ గురించి తప్పకుండా వస్తుందని కల్నల్ చెప్పాడు.

నిన్ననే డాక్టర్ ఆమెను ఒత్తిడికి గురిచేసే విషయాలకు దూరంగా ఉంచమన్నారు, ఇటువంటి పరిస్థితిలో ఆమెకు కొడుకు చనిపోయాడన్న విషయం చెపితే ప్రాణానికే ప్రమాదం. కానీ ఇవాళ కాకపోయినా రేపైనా తెలియాల్సిందే. ఇవాళ మాత్రం చెప్పలేను. ఇలా ఆలోచిస్తూ బాధపడుతూ ఇంటికొచ్చి పడుకున్న కొడుకుని చూస్తూ రేపటి నుంచి తన జీవితం ఎలా ఉండబోతుందో అని తలుచుకుంటూ ఆ రాత్రి నిద్రపోకుండా లోలోనే బాధపడుతూ ఉండిపోయింది.

తెల్లవారుతుండగా నిన్న కల్నల్ చెప్పిన ప్రెస్ విషయం గుర్తొచ్చింది ప్రమీలకు. ఇంకా తన ఇంటికి పేపర్ రాలేదు, ఉదయమే పేపర్ చదివే అలవాటున్న అత్తయ్య ఇవాళ పేపర్ చూస్తే అర్జున్ సంగతి తెలిసిపోతుంది. ఎలాగైనా పేపర్ చదవనివ్వకుండా చూడాలి. వెంటనే గుమ్మం దగ్గర నిల్చుని పేపర్‌బాయ్ వస్తున్నాడేమోనని చూసింది. అదిగో వచ్చేసాడు. తనని బెల్లు కొట్టకుండా నిశ్శబ్దంగా వెళ్లిపొమ్మని చెప్పి ఆ పిల్లాడు వెళ్లేదాకా చూస్తూ ఆ పేపర్‌ని పెరట్లోని మొక్కల మధ్య దాచేసింది.

"ఏమిటే రాత్రంతా నిద్రపోలేదా, కళ్లన్నీ ఎర్రగా ఉన్నాయి."

"అబ్బే! అదేంలేదత్తా సరిగ్గా నిద్రపోలేదు. ఏదో ఆలోచిస్తూ ఉన్నానంతే."

"నాకు తెలుసు నువ్వు ఎవరికోసం ఆలోచిస్తున్నావో. యుద్ధం ఎలాగూ అయిపోయిందని ప్రధానే చెప్పాడుగా, అర్జున్ ఎక్కడున్నా వచ్చేస్తాడు. వాడికింకేం పనుంటుంది చెప్పు, యుద్ధమే లేనప్పుడు."

కంటి నుంచి వస్తున్న కన్నీళ్లను ఆపుకుంటూ, "నేను కూడా అదే ఆలోచిస్తున్నా అత్తయ్యా. యుద్ధం అయిపోయింది కదా ఇక అర్జున్ వచ్చేస్తాడని."

"అంతే మరి. నువ్వేం భయపడకు. త్వరగా పనులు కానివ్వు, నువ్వు కాలేజీకి వెళ్లాలి కదా. నేను బయట కూర్చుని పేపర్ చదువుకుంటా. ఇప్పటికే ఆలస్యమయ్యింది."

"ఈరోజు పేపర్ రాదేమో అత్తయ్య, ఇప్పటికే రావాల్సింది. ఇంకా రాలేదంటే ఇవాళ లేనట్టే. అయినా ఇవాళ నేను కాలేజీకి వెళ్లటంలేదు. రెండు రోజుల తర్వాత చెకప్ కోసం ఆస్పత్రికి రమ్మనాడుగా డాక్టర్, ఇవాళే వెళదాం."

"సరే."

కార్తిక్‌ను స్కూలుకు పంపించేసి అత్తయ్యను ఆస్పత్రికి తీసుకెళ్తూ దారిలో ఎవరైనా అర్జున్ విషయం చెప్పేస్తారేమో అని కంగారుగా అన్నివైపులా చూసుకుంటూ ఆసుపత్రి చేరుకుంది.

ఉదయానికల్లా కంటోన్మెంట్ అంతా అర్జున్ మరణించిన వార్త తెలిసిపోయింది.

ఇద్దరూ రిసెప్షన్ దగ్గరే కూర్చున్నారు. ఇంతలో అర్జున్ విషయం తెలిసి, తమను ఓదార్చటానికి క్వార్టర్స్ లోని తన స్నేహితురాలు రావటం గమనించింది ప్రమీల. వెంటనే తనను పక్కకు లాకెళ్లి, అత్తయ్య పరిస్థితి చెప్పి తనకింకా విషయం తెలియదని, తెలిస్తే ఎంత ప్రమాదమో అందుకనే ఇక్కడినుంచి వెళ్లిపొమ్మంది. స్నేహితురాలికి

ప్రమీలను చూసి ఆశ్చర్యంగా అనిపించినా అక్కడినుంచి వెళ్లిపోయింది.

ప్రమీల అటు వెళ్లగానే రిసెప్షన్ దగ్గర ఆరోజుటి పేపర్ కనిపించింది జానకమ్మకి. వెంటనే తీసి చదవటం మొదలుపెట్టింది. ప్రాంతీయ వార్తల్లో అర్జున్ ఫోటో దాని కింద కార్గిల్‌లో ఎలా చనిపోయాడో రాసిన వార్తను చూసి ఒక్కసారిగా కంపించిపోయింది. గట్టిగా ఏడ్వాలని పించింది. కానీ కోడలు గుర్తొచ్చింది. కోడలికి ఇంకా ఈ విషయం తెలియదు. మెల్లగా విషయాన్ని చెప్పాలని బయటికొస్తున్న కన్నీళ్లను ఆపుకుంటూ పేపర్‌ని పక్కనే ఉన్న చెత్తడబ్బాలో పడేసింది. ఇంతలో ప్రమీల వచ్చి డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లింది.

చెకప్ అయ్యాక ఇంటికి వెళ్తూ విషయం ఎలా దాచాలో ఇద్దరూ మథనడుతున్నారు. విషయం తెలిసిన ఎవరైనా వస్తే వాళ్లను ఎలా ఆపాలో లోపలే ఆలోచి స్తున్నారు. ఇంతలో ఇంటిదగ్గర భారీగా జనం ఉండటం గమనించారు. అర్జున్‌ని తీసుకొచ్చారేమోనని ఇక విషయం దాచటం కష్టమని అనుకుంటుండగానే, జనాలంతా నవ్వుతూ ఎదురొచ్చారు.

వాళ్లను చూసిన ఇద్దరికీ పరిస్థితి అర్థమవ్వలేదు.

*

ఇంటి ముందు కార్తీక్ ఎవరితోనో ఆనందంగా ఆడుకుంటూ కనిపించాడు ప్రమీలకు. అదెవరో కాదు అర్జున్. అర్జున్‌ని చూడగానే పోయిన ప్రాణం తిరిగొచ్చి నట్టయింది ప్రమీలకు. కొడుకుని చూసి తాను పేపర్‌లో చదివింది నిజామా కాదా అని సందేహపడింది జానకమ్మ.

ఎక్కడో చిన్న పొరపాటు వల్ల తప్పుడు సమాచారం వచ్చిందని అందుకే అర్జున్ చనిపోయాడనుకున్నామని అక్కడికొచ్చిన కల్నల్ చెప్పాడు.

జానకమ్మ, ప్రమీలా ఇద్దరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఆరోజు సాయంత్రం కుటుంబమంతా ఇంటి పెరట్లో కూర్చుని మాట్లాడుకుంటూ అసలేం జరిగిందని అర్జున్‌ని అడిగితే కాశ్మీర్ వెళ్లిన వెంటనే తనని ఇంకొంత మంది సైనికుల్ని టైగర్ హిల్ వైపు పంపించారని, మేము ఎక్కడున్నది ఎవ్వరికీ తెలియకుండా ఒక్క మా కమాండ్ సెంటర్‌కి మాత్రమే తెలిసేట్టు రహస్యంగా ఆపరేషన్ కొనసాగించామని, అందుకే ఇన్ని రోజులు మీకు ఎటు వంటి సమాచారం చేరలేదని, ఇంతలో తన పేరే ఉన్న ఇంకో ఆఫీసర్ చనిపోతే అది నేనే అనుకుని తప్పుడు సమాచారం వచ్చిందని చెప్పాడు.

అత్తాకోడళ్లు ఇద్దరూ ఒకరికి తెలియకుండా ఒకరు విషయాన్ని ఎలా దాచిపెట్టాలోనని పడిన ఇబ్బందులని చెప్పుకుంటూ వారిమీద వాళ్లే జాలిపడి అటువంటి పరిస్థితి వచ్చినందుకు బాధపడ్డారు.

తాను లేని ఇన్ని రోజులు ప్రమీల కుటుంబం మొత్తాన్ని ఎలా చూసుకుందో కొడుక్కి చెప్పింది. జానకమ్మ, ఆ మాటాలు వింటున్నంతసేపు అర్జున్‌కి కన్నీళ్లు ఆగలేదు.

ధైర్యంగా పరిస్థితి అర్థం చేసుకుని కుటుంబం మొత్తాన్ని చూసుకున్న భార్యను అభినందిస్తూ అర్జున్, “నీలాంటి భార్యను పొందటం నా అదృష్టం. నీలా ఇక్కడ అన్ని పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే భార్య ఉంటే అక్కడ మాకు ఇంకా ధైర్యంగా ఉంటుంది. మేము చేసే పోరాటం అందరికి కనిపిస్తుంది కానీ మీలాంటి భార్యలు పడే కష్టం కొంతమందికే కనపడుతుంది. మిమ్మల్ని ఎవ్వరూ గుర్తించరు. వచ్చే పేరు హోదా అంతా మాకే వస్తుంది. మీకేమి ఉండదు,” అన్నాడు.

“ఒక సైనికుడి భార్యగా ఇది నా కర్తవ్యం. దేశాన్ని కాపాడే పని మీరు చూస్కోండి. ఇక్కడ మన ఇంటిని నేను చూసుకుంటాను. ఇదే క్వార్టర్స్‌లో నాలాగా ఎంతోమంది ఉన్నారు. సైనికుడికి ఎంత మనోస్థైర్యం ఉంటుందో ఆ సైనికుడి భార్యకి కూడా అంతే మనోస్థైర్యం ఉండాలి,” అంది ప్రమీల.

అర్జున్, ప్రమీలను దగ్గరికి తీసుకున్నాడు.

ప్రమీల మొఖంలో ఇంకా పూర్తిగా వెలుగు రాలేదు.

అక్కడ అదే పేరుతో ఉన్న ఇంకో అర్జున్ భార్య పరిస్థితి తలుచుకుని ప్రమీలా బాధపడుతుంది.

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

### SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN



Aerospace



Automative



Medical




Industraial Automation

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com



జలపతి & శ్రీ అట్లూరి

# పెద్ద హీరోయిన్ల కరువు!







***మనకు అగ్ర హీరోల సంఖ్య ఎక్కువ. 100 కోట్ల పారితోషికం తీసుకునే హీరోలే అరడజన్ మంది ఉన్నారు. అల్లు అర్జున్, ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి హీరోలు నటించే ప్రతి సినిమా పాన్ ఇండియా చిత్రమే. తాజాగా మహేష్‌బాబు రాజమౌళితో భారీ పాన్ ఇండియా చిత్రం చేస్తున్నారు. వీరి సినిమాలకు సాధారణ హీరోయిన్లు సరిపోరు. ప్రపంచవ్యాప్తంగా సినిమాలు ఆడాలి అంటే హీరోలకు సమానంగా కనీసం జాతీయస్థాయిలో పాపులర్ అయిన హీరోయిన్లు ఉండాలి. అందుకే, పెద్ద హీరోయిన్లకు కొరత వచ్చింది.***

రెండు, మూడేళ్ల వరకు కూడా తెలుగులో, దక్షిణాదిలో పలువురు టాప్ హీరోయిన్లు ఉండేవాళ్లు. నయనతార, అనుష్క శెట్టి, సమంత, శృతిహాసన్, రకుల్‌ప్రీత్ సింగ్, కాజల్ అగర్వాల్, కీర్తి సురేష్, త్రిష, హన్సిక, పూజ హెగ్డే, తమన్నా... ఇలా చాలా పెద్ద లిస్ట్ ఉండేది. కానీ ఇందులో చాలామందికి వయసు అయిపోయింది. కొందరికి పెళ్లి అయిపోయింది. మరికొందరికి క్రేజ్ లేదు.

సౌత్ ఇండియన్ లేడి సూపర్ స్టార్‌గా వెలుగొందిన నయనతార వంటి హీరోయిన్లు ఇప్పుడు సీనియర్ హీరోలకు మాత్రమే షూట్ అవుతారు. ఆమె తాజాగా చిరంజీవి వంటి హీరోలతో సినిమాలు చేస్తున్నారు. త్రిష కూడా డిట్టో. చిరంజీవి, అజిత్, కమల్‌హాసన్– ఇలా సినిమాలు చేస్తోంది. అనారోగ్య సమస్యల కారణంగా సమంత రేసు నుంచి తప్పుకొంది. ఆమె ఒకప్పుడు ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్ వంటి పెద్ద హీరోలతో వరుసగా సినిమాలు చేసింది. ఇప్పుడు ఆ రేసులో లేదు.

కాజల్ అగర్వాల్ 'సీనియర్' హీరోయిన్‌గా మారిపోయింది. అనుష్క శెట్టి లావు కావడంతోపాటు ఆరోగ్య సమస్యల కారణంగా సినిమాలు పెద్దగా ఒప్పుకోవడం లేదు. పూజ హెగ్డేకి క్రేజ్ పోయింది. తమన్నాని ఎక్కువగా ఐటెం సాంగులకు తీసుకుంటున్నారు. పెద్ద హీరోలతో ఇప్పటికే ఆమె అనేక సినిమాల్లో నటించింది. కీర్తి సురేష్ ఇటీవలే పెళ్లి చేసుకొంది. దాంతో ఆమెని భారీ సినిమాల విషయంలో పరిశీలించడంలేదు. రకుల్‌ప్రీత్ సింగ్‌కి అస్సలు క్రేజ్ లేదు. హన్సికని జనం మరిచిపోయారు.

దాంతో, బాలీవుడ్‌లో పేరొందిన హీరోయిన్లకు ఇప్పుడు తెలుగులో డిమాండ్ పెరిగింది. ఇక్కడే సమస్య






మొదలయింది. బాలీవుడ్ నుంచి హీరోయిన్లను తీసుకుంటున్నా ఇంతమంది హీరోలకు, ఇన్నిన్ని భారీ ప్రాజెక్టులకు సరిపడా అగ్రకథానాయికలు లేరు. పైగా బాలీవుడ్ లో కూడా బాగా పాపులార్టీ, క్రేజ్ ఉన్నవాళ్లు తక్కువ. ఉదాహరణకు బాలీవుడ్ భామ కియారా అద్వానీ మొన్నటి వరకు మన తెలుగు పాన్ ఇండియన్ చిత్రాలకు మొదటి ఛాయిస్‌గా ఉండేది. కానీ ఆమె గేమ్ ఛేంజర్ విడుదల తర్వాత కొత్తగా సినిమాలు ఒప్పుకోవడంలేదు. ఎందుకంటే ఆమె తల్లి కాబోతోంది. రెండేళ్లు సినిమాలు చెయ్యదు.

కత్రినా పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది. కృతి సనన్‌ని తెలుగులో నటింపచేశారు కానీ ఆమెకి పెద్దగా సక్సెస్ దక్కలేదు మనదగ్గర. శ్రద్ధకపూర్‌కి బాలీవుడ్‌లో చాలా క్రేజ్ ఉంది. కానీ ఆమె సలార్ తర్వాత పెద్దగా మన తెలుగు సినిమాలు సైన్ చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇలా అనేక కారణాల వల్ల అగ్ర కథానాయకులకు సరిజోడుగా అనిపించుకునే అగ్ర కథయినాయికలు లేరు. అలా కొరత ఏర్పడింది.

ప్రస్తుతం తెలుగు సినిమాల్లో నటిస్తున్న భామల్లో పాన్ ఇండియన్ స్థాయి ఉన్నవారు ఎవరంటే...

## రష్మిక

తెలుగులో పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ ఉన్న భామ... రష్మిక మందాన మాత్రమే. ఆమె ఇప్పటికే అల్లు అర్జున్ వంటి హీరోల సరసన నటించింది. బాలీవుడ్‌లో రష్మిక అంటే ఓ బ్రాండ్. ఆమె అడుగుపెడితే సినిమా బ్లాక్‌బస్టర్ అనే ఇమేజ్ ఉంది. పుష్ప-2, యానిమల్, తాజాగా ఛావా... ఇలా ఏ సినిమా తీసుకున్నా పెద్ద హిట్. తెలుగులో ఆమె ఇప్పటివరకు జతకట్టని పెద్ద హీరోలు ప్రభాస్, రామ్‌చరణ్, ఎన్టీఆర్ వంటివారు ఉన్నారు.

ఆమె ప్రస్తుతం నెంబర్ వన్ స్థానంలో ఉంది. కాబట్టి ఆమెకి ఇంకా పెద్ద పెద్ద అవకాశాలు వస్తాయి.

## ప్రియాంక చోప్రా

ప్రియాంక చోప్రా ఇప్పుడు తెలుగులోకి అడుగు పెడుతోంది. ఆమె మొదటి తెలుగు చిత్రం... రాజమౌళి తీస్తోన్న అడ్వెంచర్ మూవీ. మహేష్‌బాబు హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాని రాజమౌళి గ్లోబల్ ఆడియెన్స్ కోసం తీస్తున్నారు. అంటే అమెరికా సహా అనేక దేశాల్లో భారీ ఎత్తున విడుదల కానుంది. అమెరికాలో ప్రియాంక చోప్రాకి మంచి పేరుంది. హాలీవుడ్ స్థాయికి ఎదిగిన భారతీయ నటి ఆమె. అందుకే ఈ సినిమా కోసం ఆమెని ఏరికోరి తీసుకున్నారు. ఈ సినిమాకి ఈమెకి ఏకంగా 30 కోట్లు ఇస్తున్నారు అని టాక్. ఇది భారతీయ సినిమాల్లో రికార్డు. ఇంతవరకు ఏ భారతీయ కథానాయిక 20 కోట్లకు మించి పారితోషికం అందుకోలేదు. రాజమౌళి ఆమె అడిగినంత ఇస్తున్నారు.

పెద్ద హీరోయిన్లకు ముఖ్యంగా దేశ, విదేశాల్లో పాపులారిటీ ఉన్న హీరోయిన్లకు ఇప్పుడు ఎంత డిమాండు ఉందో చెప్పడానికి రాజమౌళి-మహేష్‌బాబు చిత్రం ఉదాహరణ. ప్రియాంక చోప్రా పారితోషికం పరంగా మనదేశంలో ఇప్పుడు నెంబర్ వన్ అని చెప్పాలి మరి.

### దీపిక పదుకోన్

నిజానికి దీపిక పదుకోన్‌కి ఉన్న స్టార్‌డమ్ ప్రియాంక చోప్రా కన్నా పెద్దది. ఆమె ఇప్పటికే తెలుగులో నటించింది. బాలీవుడ్‌లో భారీ సినిమాలకు ముందుగా డేట్స్ సంప్రదించేది ఆమెనే. ఆమె డేట్స్ లేవని చెప్పితేనే వేరే హీరోయిన్లను తీసుకుంటారు. అది ఆమె రేంజ్. అయితే, ఆమె ఇటీవల తల్లి కావడంతో ఆమె టాప్ ఛాయిస్ లిస్ట్ నుంచి వెళ్లిపోయింది. మళ్లీ ఇప్పుడు కొత్త సినిమాలు ఒప్పుకోవడం మొదలుపెట్టింది.

అలా స్పిరిట్ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా ఆమెని తీసుకోవాలని అనుకున్నాడు. ప్రభాస్‌తో ఆమె ఇప్పటికే *కల్కి 2898 AD* చిత్రంలో నటించింది. కానీ అందులో ఆమె ప్రభాస్‌కి జోడిగా నటించలేదు. స్పిరిట్‌లో ఆమెని ప్రభాస్‌కి లవర్‌గా తీసుకుందామని వంగా ప్రయత్నించాడు. అయితే, రాజమౌళి ప్రియాంక చోప్రాకి 30 కోట్లు ఇస్తున్నాడు అనే కారణంతో దీపిక స్పిరిట్ సినిమాకి 40 కోట్ల పారితోషికం అడిగింది. అలాగే ఇతర డిమాండ్స్ కూడా పెట్టింది. దాంతో చిర్రెత్తు కొచ్చిన వంగా ఆమె స్థానంలో త్రిప్తి డిమ్రిని తీసుకున్నాడు.

స్పిరిట్‌లో ప్రస్తుతం దీపిక లేని మాట వాస్తవమే కానీ బాలీవుడ్ అయినా, టాలీవుడ్ అయినా భారీ చిత్రాలకు ముందుగా గుర్తొచ్చే పేరు దీపిక అన్నది సత్యం. అలాగే ఇప్పుడు ఆమెని మరో తెలుగు సినిమాలో తీసుకునే ఆలోచనలో ఉన్నారట. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించే కొత్త సినిమాలో దీపిక ఒక హీరోయిన్‌గా నటించే అవకాశం ఉంది.

### జాన్వీ కపూర్

ఇక జాన్వీ కపూర్ గురించి చెప్పక్కర్లేదు. త్వరలో అన్ని పెద్ద పాన్ ఇండియన్ తెలుగు చిత్రాలు ఆమె ఖాతాలోకి వెళ్తాయి. శ్రీదేవి కూతురు అనే పేరు, ఆమె అందం ఆమెకి అడ్వాంటేజ్. ఇప్పటికే దేవర సినిమాతో క్రేజ్ తెచ్చుకొంది. ఆ సినిమాలో ఎన్టీఆర్ సరసన నటించింది. ఆమెకి ఆ సినిమాలో పెద్ద పాత్ర లేకున్నా క్రేజ్ మాత్రం తగ్గలేదు. వెంటనే రామ్‌చరణ్ పెద్ది చిత్రంలో హీరోయిన్‌గా అవకాశం పొందింది. ఆ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. అలాగే వచ్చే ఏడాది ఎన్టీఆర్ సరసన దేవర 2 చేయనుంది.

ఈ రెండు సినిమాలతో పాటు అల్లు అర్జున్-అట్లీ చిత్రంలో ఒక హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసింది. అల్లు అర్జున్ ఈ సినిమాలో మూడు పాత్రలు పోషిస్తున్నాడు. యంగ్ అల్లు అర్జున్ రోల్‌కి జాన్వీ కపూర్ నటించనుంది. ప్రస్తుతం తెలుగులో ముగ్గురు పెద్ద హీరోల సరసన అవకాశాలు కొట్టేసింది. ఇంకా ఎక్కువ ఆఫర్లు లాగేసుకునేలా ఉంది.

### ఈ నలుగురే

ప్రస్తుతం రష్మిక, ప్రియాంక చోప్రా, జాన్వీ కపూర్, దీపిక పదుకోన్ మాత్రమే ప్రధానంగా పెద్ద సినిమాలు లాగేసుకుంటున్నారు. మృణాల్ ఠాకూర్ వంటి భామలకు కూడా అవకాశాలు వస్తున్నాయి కానీ వీరికి ఇంకా భారీ క్రేజ్ రాలేదు. దిశా పటాని కూడా అగ్ర హీరోయిన్ల జాబితాలో చేరేది. కానీ ఆమె సరైన సక్సెస్ అందుకోలేక పోయింది. కల్కిలో ఆమెకి పెద్ద పాత్ర దక్కలేదు. ఇక సూర్య సరసన నటించిన కంగువ దారుణ పరాజయం అయింది. దాంతో ఆమె ఆ పై నలుగురు హీరోయిన్ల స్థాయికి వెళ్లలేకపోయింది.

అలియా భట్ ఇప్పటికే తెలుగులో ఆర్ ఆర్ ఆర్ వంటి భారీ చిత్రంలో నటించింది. కానీ ఆ తర్వాత ఆమె తెలుగు పెద్ద చిత్రాలు సైన్ చెయ్యలేదు. నిజానికి ఆమె ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్ వంటి బడా హీరోలకు సరిజోడు అనిపించుకోగలదు.

మొత్తమ్మీద, ప్రస్తుతం తెలుగు సినిమాసీమలో పెద్ద హీరోలకు వారి ఇమేజ్‌కి, ఏజ్‌కి సరితూగే అగ్రకథానాయికాల సంఖ్య తక్కువగా ఉంది. ❀

# IFFCO Kisan Special Economic Zone at Nellore in Andhra Pradesh

IFFCO

A golden opportunity for Investors and Entrepreneurs to setup a Service / Manufacturing facilities in an Industrial Park with Plug and Play Facilities

- Spread over 2,776.23 Acres [about 1,125 Hectares (Ha)].
- Placed at a strategically suitable, logistically convenient location in South India.




- Special focus on Agriculture / Food related industries apart from all other categories of Industries.
- Availability of small as well as large parcels of land.
- Ready and assured availability of Land, Power, Water, Office Space, in a secure environment with 27 km Boundary Wall.
- Attractive incentives from Govt. of A.P and Government of India.
- About IFFCO Kisan SEZ (IKSEZ):
  - A wholly owned subsidiary of globally reputed 'Indian Farmers Fertiliser Cooperative Limited (IFFCO) which is promoted by about 36000 cooperative societies.
  - IFFCO is a globally acclaimed cooperative and largest Producer & Supplier of Fertilisers in India and well known for innovative initiatives including Nano-Fertilisers.
  - IKSEZ is an innovative diversification to promote industries, economic growth, employment and development.


Office Building


Pump House at Kanigiri Reservoir


Pumps for 10 MGD Water Supply




Boundary Wall


Conference Room

## Logistical Advantage of IKSEZ

**Air**

- Chennai - 190 km (3.5 Hrs by Road)
- Tirupati - 140 km (2.5 Hrs by Road)
- Vijayawada - 250 km (4.0 Hrs by Road)
- Upcoming Airport of Nellore coming up very close to site

**Sea**

- Krishnapatnam Port - 50 km
- Chennai Port - 200 km

**Road**:

- Six lane major National Highway (NH-16) connecting Chennai to Kolkata passes through the site – NH frontage of 8.2 km.

**Rail**:

- Grand Trunk (Chennai to Kolkata) twin lines adjacent to site.


**Contact Email: ceooffice@iffcosez.in, Mobile: +91 9652993599**

**Address: IFFCO Kisan SEZ Limited, Racharlapadu, Kodavalur Mandal, SPSR**

# Unveiling The Box Of Your Luxury Home

**SESHAIAH BELLAM**
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**